

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శుక్రవారం | 03 నవంబర్ 2023 | www.navatelangana.com



నేడే నోటిఫికేషన్

- నామినేషన్ల స్వీకరణ షురూ • ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు
- 10 వరకు నామినేషన్ల స్వీకరణ • 13న నామినేషన్ల పరిశీలన
- 15న నామినేషన్ల ఉపసంహరణ • నవంబర్ 30 పోలింగ్
- డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు • నేటి నుంచే అభ్యర్థుల ఖర్చుల లెక్క
- నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం: జిల్లా ఎన్నికల అధికారులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 3న విడుల కానుంది. ఇప్పటికే షెడ్యూల్ రావడంతో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. నోటిఫికేషన్ జారీ కావడంతో నేటి నుంచే నామినేషన్లు స్వీకరించనున్నారు. నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే అభ్యర్థుల నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారు. ఇప్పటికే నామినేషన్ల స్వీకరణకు సంబంధించి సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట మూడు జిల్లాల్లోని 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జిల్లా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. నామినేషన్ల ప్రక్రియ సవ్యంగా సాగేందుకు పోలీస్ శాఖ నుంచి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నామినేషన్లు స్వీకరిస్తారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో నేటి నుంచి ఈ నెల 10 వరకు నామినేషన్ల స్వీకరణ

2లో...

పటాన్‌చెరులో
సీపీఐ(ఎం) పోటీ

- రాష్ట్రంలో 17 స్థానాల్లో పోటీ • పటాన్‌చెరులో కార్మికుల పక్షాన నిరంతర పోరాటాలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల్లో పోటీ చేయాలని సీపీఐఎం రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రంలో 17 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మీడియాతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఆ 17 స్థానాల్లో సంగారెడ్డి జిల్లాలో పటాన్‌చెరు, జనగాం కూడా ఉన్నాయి. కాంగ్రెస్‌తో పొత్తు లేకుండానే ఒంటరిగా పోటీ చేయాలని బావిస్తున్న ఆ పార్టీ త్వరలోనే అభ్యర్థులను కూడా ప్రకటించనుంది. రాష్ట్రంలో బలమైన ప్రజా పునాది కల్గిన నియోజకవర్గాల్లో పోటీ చేయనుంది. అందులో పటాన్‌చెరులో బలమైన ఓటు బ్యాంకు కల్గి ఉన్నది. దీంతో పాటు సిద్దిపేట జిల్లాలో విస్తరించిన జనగాం నియోజకవర్గంలోనూ సీపీఐఎం బరిలోకి దిగనుంది. పటాన్‌చెరు నియోజకవర్గంలో సీపీఐఎంకు బలమైన ఓటు బ్యాంకు ఉంది. ముఖ్యంగా కార్మిక వర్గం, పేదల పక్షాన సీపీఐఎం, అనుబంధ సంఘాలు పోరాడుతున్నాయి. కార్మికుల హక్కుల కోసం నిరకరంగా నిలబడి పోరాడిన చరిత్ర ఆ పార్టీకి ఉన్నది. పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందిన పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సీపీఐఎంకు పట్టుంది. జనగామ నియోజకవర్గం పరిధిలో సిద్దిపేట జిల్లాలో ఉన్న చేర్యాల మండలం, మున్సిపాలిటీ, మద్దురు, కొమురవెల్లి మండలాలున్నాయి. ఈ మూడు మండలాల్లోనూ సీపీఐఎంకు పట్టుంది. బలమైన ఓటు బ్యాంకు కల్గి ఉంది. జనగాం నియోజకవర్గంలో పేదలకు ఇళ్ల స్థలాల సమస్యపై సీపీఐఎం పోరాడాలు చేసింది. చేర్యాల, మద్దురు, కొమురవెల్లిలో అనేక పోరాటాలు నడిపింది. సీపీఐఎం పోటీ చేస్తుండడంతో ఈ రెండు నియోజకవర్గాల్లో వామపక్షాలతో పాటు కమ్యూనిస్టు అభిమానులు, శ్రేయోభిలాషులు సైతం సీపీఐఎం అభ్యర్థుల్ని బలపర్చి ఓట్లేసే అవకాశముంది.

మీకు తెలుసా !

సంగారెడ్డి నియోజకవర్గంలో సంగారెడ్డి, కొండాపూర్ మండలాలు యథాతథంగా కొనసాగుతున్నాయి. పునర్విభజనకు పూర్వం అందోల్(ఎస్సీ)లో ఉన్న 20 గ్రామాలు, సంగారెడ్డిలో 9 గ్రామాలున్న సదాశివపేట మండలాన్ని పూర్తిగా సంగారెడ్డి నియోజకవర్గంలో కలిపారు. డీలిమిటేషన్‌కు ముందు ఉన్న పటాన్‌చెరు, రామచంద్రాపురం మండలాలు కొత్తగా ఏర్పడిన పటాన్‌చెరువు సెగ్మెంట్‌లోకి వెళ్లాయి.

ఎన్నికలకు సహకరించాలి

సిద్ధిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవ తెలంగాణ సిద్ధిపేట కలెక్టరేట్

అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సహకరించాలని సిద్ధిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కోరారు. తెలంగాణ శాసనసభ సాధారణఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసీఐ మార్గదర్శకాల ప్రకారం ఓటర్ లిస్ట్ త్వరలో అందిస్తామన్నారు. రాజకీయ పార్టీల కార్యకలాపాలను తప్పనిసరిగా ముందస్తు అనుమతితోనే నిర్వహించాలని సూచించారు. దివ్యాంగులు, 80 సంవత్సరాల వయసువారు పాం 12డి ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. దుబ్బాక, హుస్నాబాద్ ఆర్వోలు గరిమా అగ్రవాల్, బెన్ షాలం, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జే.మోహన్లాల్, బిజెపి పార్టీ ప్రతినిధి బోగి శ్రీనివాస్ , ఎంఐఎం పార్టీ ప్రతినిధి ఎండి మునీర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి జి.మధు, తదితరులు పాల్గొన్నారు.



మ్యానిఫెస్టోల్లో వికలాంగుల సంక్షేమం మరచిన పార్టీలు

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య

నవతెలంగాణ - మెదక్

అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ప్రకటించిన మ్యానిఫెస్టోల్లో వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించినాయని, బీజేపీ, దాని మిత్ర పక్షాలను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని ఎన్‌పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి యం. అడివయ్య పేర్కొన్నారు. గురువారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మెదక్ జిల్లా కమిటీ సమావేశం కే యశోద అధ్యక్షతన స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 43 లక్షల మంది ఉన్న వికలాంగుల సంక్షేమం పట్ల రాజకీయ పార్టీలకు ఎందుకు చిత్తశుద్ధి లేదని ప్రశ్నించారు. నవంబర్ 30న జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల కోసం రాజకీయ పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ఆసరా పింఛన్లు తప్ప ఇతర ఏ అంశాలు లేవని తెలిపారు. ఆసరా పింఛన్లు మాత్రమే వికలాంగుల జీవితాలను మారుస్తాయా అని ప్రశ్నించారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా వికలాంగుల పింఛన్ పది వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ఎలాంటి పథకాలను ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వికలాంగుల చట్టాలను అమలు చేయడం లేదన్నారు. ఇప్పటివరకు దేశంలో అమలవుతున్న అనేక వికలాంగుల చట్టాలను రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా దేశభక్తి ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. రాజకీయ పార్టీలన్నీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలను సవరించి వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక డిక్లరేషన్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించేందుకు వికలాంగులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు యం. బస్వరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గ, కవిత, జిల్లా నాయకులు చంద్రమ్మ, యాదగిరి, శ్రీనివాస్, చంద్రం, స్వరూప, సత్యమ్మ, సమెందర్, శ్రీనివాస్, శ్రీకాంత్ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ



- రూ.1,41,09,480 డబ్బు, 27,690 లీటర్ల మద్యం సీజ్
- నేటి నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ
- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ - మెదక్

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. గురువారం మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి కేవైసీ పోస్టర్ విడుదల చేశారు. అంతకుముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఉదయం 11 నుంచి 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరణ ప్రక్రియ జరుగుతుందన్నారు.13న స్క్రూటినీ,15న విత్ డ్రా, 30న పోలింగ్ డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు

2లో...

ముత్తిరెడ్డిని మించిన భూ బకాసురుడు పల్లా

నవ తెలంగాణ కొమురవెల్లి



ముత్తిరెడ్డిని మించిన భూ బకాసురుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అని జనగామ బిజెపి పార్టీ అభ్యర్థి ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గ్రామాలలో పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దశమంత రెడ్డి మాట్లాడుతూ ముత్తిరెడ్డిని మించిన భూ బకాసురుడు పల్లా అని బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో 250 ప్లాట్లు కబ్జా చేశాడని ఆరోపించారు. స్థానికేతరులతో జనగామకు ప్రమాదం పొంచి ఉందని నియోజకవర్గ ప్రజలు ఇప్పటికైనా మేల్కొని స్థానిక నాయకత్వానికి అవకాశం ఇవ్వాలన్నారు.పట్టభద్రుల ఓట్లతో గెలిచి న పల్లా నిరుద్యోగులకు ఏమి చేశాడని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేసిన కెసిఆర్ కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. రెండుసార్లు గెలిచిన ముత్తిరెడ్డి నియోజకవర్గాన్ని పూర్తిగా దోచుకున్నాడని బిఆర్ఎస్ నాయకులతో కలిసి గ్రామ గ్రామాన భూ పంచాయతీలు సృష్టించి కోట్ల రూపాయలు దండుకున్నాడని అన్నారు. జనగామలో ముత్తిరెడ్డి ఓడిపోతారనే కెసిఆర్ టికెట్ ఇవ్వలేదనిచెప్పారు. రుణమాఫీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు, బీసీ బంధు, హామీలు నెరవేర్చకుండా బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, భైరవ బట్ల చక్రధారి, నియోజకవర్గ కో కన్వీనర్, దండ్యాల లక్ష్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్, మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు బుర్గోజు నాగరాజు, తోకల ఉమారాణి, పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో నగదు

నవ తెలంగాణ కొమురవెల్లి

మండలంలోని అయినాపూర్ లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో ఎటువంటి ఆధారాలు లేని రూ 2 లక్షల 39 వేలు నగదు పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం అయినాపూ ర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో రెండు కార్లు తనిఖీ చేయగా ఒకదాంట్లో రూ లక్ష యాభై వేలు, మరో కారులో 89 వేలు స్వాధీనం చేసుకుని ఎఫ్ ఎస్ టి టీంకు అప్పగించినట్లు తెలిపారు.

ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే క్రాంతి

నవతెలంగాణ వట్పల్లి



మండలంలోని గొర్రెకల్, వట్‌పల్లి, షాద్నగర్, దేవునూర్ గ్రామాలలో గురువారం అందోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. మళ్లీసారి అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతానని ఓటర్లను అభ్యర్థించారు. కెసిఆర్ పథకాలు ఇంటింటికి అందేలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్, బీజేపీ కల్లబొల్లి మాటలను నమ్మవద్దన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఫరూక్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఎంపీపై హత్యాయత్నం చేసిన వ్యక్తిని శిక్షించాలి

నవతెలంగాణ జిన్నారం



బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు.. జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ శ్రేణులు జిన్నారం మండల తహశీల్దార్ కు వినతిపత్రం అందించారు.

నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

నవ తెలంగాణ హత్నూర



నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ విఠల్ అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజిరెడ్డి విజయం ఖాయమని అందుకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ నిదర్శనమని పేర్కొన్నారు. నిధులు నియామకాల కోసం చేసిన పోరాటాల వల్ల వచ్చిన తెలంగాణను కల్వకుంట్ల ఫ్యామిలీ దోచుకొని అప్పుల పాలు చేసిందని అన్నారు. కెసిఆర్ నియంత పాలనకు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ కు తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని పేర్కొన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రాజిరెడ్డికి ప్రతి గ్రామంలో బ్రహ్మరథం పడుతున్నారని భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

నేడే నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగనుంది. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థుల నుంచి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన విధి విధానాల గురించి ఎన్నికల అధికారులకు శిక్షణ ఇచ్చారు. ప్రతి అభ్యర్థి ఐదుగురు సభ్యులతో కూడిన బృందాన్ని మాత్రమే నామినేషన్ స్వీకరించే అధికారి కార్యాలయంలోకి అనుమతిస్తారు. నామినేషన్ సెంటర్లకు కొద్ది దూరం వరకే ర్యాలీలు, గుంపులకు అవకాశముంటుంది. నామినేషన్లు వేసే అభ్యర్థులు మ్యాన్‌వల్‌గా లేదంటే ఆన్‌లైన్ పద్ధతిలోనూ నామినేషన్లు దాఖలు చేసేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. నామినేషన్ పత్రాల్లోని అన్ని కాలమ్స్‌ను విధిగా నింపాల్సి ఉన్నందున అభ్యర్థులందరూ అడ్వకేట్స్, ఇతర నిపుణుల్ని సంప్రదించి నామినేషన్ పత్రాలను నింపుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే ఖరారైన అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. మంచి రోజు, మంచి సమయం చూసి నామినేషన్ వేసేలా ప్లాన్ చేసుకున్నారు.

13న పరిశీలన...15న ఉపసంహరణ

నామినేషన్ల గడువు ముగిశాక వచ్చిన నామినేషన్ పత్రాల్ని ఈ నెల 13న పరిశీలన చేశారు. అభ్యర్థులు దాఖల్ చేసిన నామినేషన్ పత్రాలు నియమనిబంధనల మేరకు ఉన్నాయా..? పొందుపర్చిన డాక్యుమెంట్స్, పేర్కొన్న వివరాలు వాస్తవమా కాదా..? సరైన పద్ధతిలో పత్రాల్ని నింపారా..? పొందు పర్చిన ఎన్నికల అఫిడవిట్ సక్రమంగా ఉన్నదా లేదా..? వంటి అంశాల్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. అభ్యర్థులు లేదంటే వారి ప్రతినిధుల సమక్షంలో ఒక్కొక్క అభ్యర్థి చొప్పున పరిశీలన చేస్తారు. ఏవైనా నామినేషన్లు సరిగ్గా లేని పక్షంలో ఎన్నికల నిబంధనల మేరకు వాటిని తిరస్కరిస్తారు. నామినేషన్ తిరస్కరించబడితే అట్టి అభ్యర్థి ఎన్నికల బరిలో ఉండే అవకాశముండదు. చెల్లుబాటు అయిన నామినేషన్లను ఒకే చేసిన తర్వాత సాయంత్రం అభ్యర్థుల జాబితాలను రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రదర్శిస్తారు. అభ్యర్థులెవరైనా పోటీ నుంచి తప్పుకోవాలంటే ఈ నెల 15న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది.

నవంబర్ 30 పోలింగ్...డిసెంబర్ 3న కౌంటింగ్

ఈ నెల 30 మూడు జిల్లాలోని 11 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల వారిగా పోలింగ్ కేంద్రాల్ని గుర్తించారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితాలు కూడా సిద్ధమయ్యాయి. కొత్త ఓటర్లను అదనపు జాబితాలో చేరుస్తారు. పోలింగ్ శాతం పెంచేందుకు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల ఎన్నికల అధికారులు డాక్టర్ శరత్, రాజర్షి షా, ప్రశాంత్ జీవన్‌పాటిల్ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈవీఎంలను పరిశీలించి సిద్ధం చేశారు. పోలింగ్ విధానంపై అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ కూడా నిర్వహిస్తున్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన రోజున సాయంత్రం ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో గుర్తించిన కౌంటింగ్ కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంలను భద్రపర్చనున్నారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేస్తారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందన్నారు. అభ్యర్థి నామినేషన్ లో అఫిడవిట్ లో ఫామ్ 26 మరియు ఫామ్ ఏ,బి నింపాలని, ఒక అభ్యర్థి 4 సెట్ల నామినేషన్లు వేయాలన్నారు. అభ్యర్థి డిపాజిట్ ఫీజు జనరల్ అభ్యర్థి కి రూ.10 వేలు, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు రూ 5 వేలుగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్ణయించిందన్నారు. మెదక్ నియోజకవర్గంలో 2,15,043 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అందులో పురుషులు 1,12,218, మహిళలు 1,0 28,20, థార్డ్ జెండర్లు 5 మంది, దివ్యాంగులు 3839, సీనియర్ సిటిజన్స్ 2446, యువ ఓటర్లు 8098 మంది ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో 2,21,972 ఓటర్లు ఉండగా, అందులో మహిళలు 1,13,551, పురుషులు 1,084,14, థార్డ్ జెండర్లు 7, దివ్యాంగులు 453, సీనియర్ సిటిజన్స్ 1716, యువ ఓటర్లు 8104 మంది ఉన్నట్లు తెలిపారు. మెదక్ లో 6, నర్సాపూర్ 6 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెదక్ రెవెన్యూ జిల్లా పరిధిలో 30750 పీవో, ఏపీవోలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వీప్ ద్వారా రెండు నియోజకవర్గాల్లో కళజాత బృందాలు ప్రచారం చేస్తున్నాయన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో మొత్తం రూ. 1,41,09,480, విలువగల డబ్బును, 27,690 లీటర్ల మద్యంను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎఫ్ఎస్టి టీమ్ ద్వారా రూ. 12,01,920 డబ్బు, 570 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంతో పాటు గంజాయిని సీజ్ చేశామని, పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా రూ. 1,31,63,647 డబ్బును సీజ్ చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎంసిసిలో 30 పిర్యాదులు, సివిజిల్ ద్వారా 22 పిర్యాదులు వచ్చాయన్నారు. అందులో 9 ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. అన్ని పత్రాలు సరిగ్గా ఉంటే సీజ్ చేసిన డబ్బులను ఇస్తున్నామన్నారు. ఆయా రాజకీయ పార్టీలు డోర్ టు డోర్ ప్రచారం, హెలికాప్టర్, హెలిప్యాడ్, పార్టీ ఆఫీస్, స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ర్యాలీ, వాహనాల పర్మిషన్, వివిధ రకాల పర్మిషన్లు 110 వచ్చాయని అందులో 48 అనుమతి పొందినవని,12 అనుమతి నిరాకరిచామన్నారు. పరిశీలనలో 25 ఉండగా మరో 25 పెండింగ్ లో ఉన్నాయన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి సరైన పత్రాలు రిటర్ని%శీ%గ్ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఆర్వో కార్యాలయంలో నామినేషన్లకు వచ్చే అభ్యర్థితో 5 గురికి మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. నామినేషన్ కి వచ్చే వాహనాలు ఆర్వో కార్యాలయానికి 100 మీటర్ ల దూరంలో నిలపాలని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి యొక్క వివరాలు కేవైసీ (నో యువర్ క్యాండిడేట్ ఆప్)ద్వారా తెలుసుకోవచ్చని, గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ నుంచి కేవైసి డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఆయా పార్టీల అభ్యర్థులు సమావేశాలు, ప్రచారాలకు వెళ్ళుంటే అడ్డుకోవడం వంటివి చేస్తే కేసులు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికి అడ్డుకునే అధికారం లేదనే విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తే కేసులు చేస్తామన్నారు. షర్ట్, సారీ వంటివి కూడా ఇవ్వకూడదన్నారు. తప్పుడు అఫడవిట్స్ సబ్మిట్ చేస్తే చర్యలు ఉంటాయి. సివిజిల్ కు తక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని, డబ్బులు, మద్యం పంచినట్లు గుర్తిస్తే సివిజిల్ యాప్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదులు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో రిటర్ని%శీ%గ్ అధికారులు అంబదాస్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ ఖాళీ

ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి

నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్‌లో కాంగ్రెస్‌ను ఖాళీ చేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. కెసిఆర్ పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను చూసి బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మండలంలోని ఆకుల లింగాపూర్ గ్రామానికి చెందిన 200 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కట్కం హన్మండ్లు ,మాణిక్యం డీలర్,వడ్ల అంజయ్య,నార లక్ష్మణ్,చెట్టు వెంగప్ప,సింధోల్ నారప్ప,పెద్ద వీరన్న, కుమ్మరి తుకారాం, వడ్ల వీరన్న, ఇంటెంక సాయిలు, సొంగ నర్సింలు, మాసన్ పల్లి రాములు, ఎర్రోళ్ల విఠల్, సోనాయి వెంకయ్య, షకీల్, షాదుల్, గంజాయి రాజు, బేంకటి నర్సమ్మ, వడ్డే రాజు, వడ్డే శంకర్, దూదేకుల యాదుల్, సగ్గల రాజు, పృథ్వి రాజ్, వీరేశం, ఆల్లే సునీల్, ఆల్లే కాషమ్మ,ఆల్లే దేవమ్మ. 100 మందిపై గా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

నవతెలంగాణ-చేర్యాల

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన చేర్యాల పట్టణంలో చోటుచేసుకుంది. చేర్యాల ఎస్ ఐ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రానికి చెందిన యాంసాని రవీందర్ వృత్తిరీత్యా వ్యాపారం చేసుకుంటూ పట్టణంలోని బాలాజీ థియేటర్ సమీపంలో నివసిస్తున్నాడు. గత నెల 25 న ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులంతా శుభకార్యానికి హైదరాబాదుకు వెళ్లడం జరిగింది, నవంబరు 1 న బుధవారం రాత్రి రవీందర్ కుటుంబ సభ్యులు తిరిగి తన ఇంటికి చేరుకోగా,ఇల్లు తాళం పగలగొట్టి తలుపులు తెరచి ,ఇంటి లోపల బీరువా తలుపులు పగల గొట్టడంతో ఇంట్లో ఉన్న సుమారు 21 తులాల బంగారు ఆభరణాలు వాటి విలువ రూ 5.25.000/-వెండి 65 తులాలు విటి విలువ రూ 19500/- తో పాటు నగదు రూ. 45000/- రూపాయలు మొత్తం 5.89.000/-విలువగల సొమ్ము పోయినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తునట్లు ఎస్ ఐ తెలిపారు.

డీజే సౌండ్ అధ్యక్షుడుగా రాజుగౌడ్

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల డీజే సౌండ్ అండ్ లైటింగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తాటిపాముల రాజుగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గురువారం సాయంత్రం నంగునూరు నల్లపోచమ్మ దేవాలయం నంగునూరు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడునిగా గందమల్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా కుచన విక్రమ్, కార్యదర్శిగా కోల పవన్ గౌడ్,కోశాధికారిగా శ్రీనివాస్, సలహా దారునిగా రజినికాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అవ్వ... కారు గుర్తుకు ఓటెయ్యండి

నవతెలంగాణ - గుమ్మడిదల

అవ్వ కారు గుర్తుకు ఓటెయ్యండి మీ కష్టాలను కడతేరుస్తామంటూ గుమ్మడిదల మండల బిఆర్ఎస్ నాయకులు కానుకుంట అనంతారం గ్రామాలలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒకవైపు అభివృద్ధి మరొకవైపు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అన్ని గ్రామాలను అభివృద్ధి చేశామని ముచ్చటగా మూడోసారి గూడెం మహిపాల్ రెడ్డిని గెలిపించండి రాష్ట్రంలోనే అభివృద్ధిలో ప్రథమ స్థానంగా నిలబెట్టుకుందామని ఓటర్ మహిళలకు భరోసా కల్పిస్తున్నారు.

తెలంగాణ రాష్టాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించండి

నవ తెలంగాణ -కొండాపూర్

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దది చాలని, 6 గ్యారంటీ పథకంలో తప్పకుండా అమలు అవుతాయని సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు తూర్పు జయ నిర్మలరెడ్డి, కూచి అన్నారు. ప్రజా దీవెన యాత్రలో భాగంగా మండలంలోని అనంతసాగర్, అనంతసాగర్ తాండా, సైదాపూర్, సైదాపూర్ తండ, మారేపల్లి, రాంపూర్ తండ గ్రామాలలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రజలు మహిళలు అడుగడుగున బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై. ప్రభు,ఎంపీపీ మనోజ్ రెడ్డి, ఎంపిటిసిల పురం అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మమత కుమార్, వెంకటేశం, వంశీధర్ గౌడ్,మల్లారెడ్డి,నరసింహారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు సునీల్,గ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్,నర్సింలు,మోతిలాల్ నాయక్,కిషన్ నాయక్,తొంట రాజు,తొంట యాదయ్య,దేవరంపల్లి కుమార్, తలారి రవి, బేకరి సురేష్, నాగేష్, దేవరంపల్లి పాండు వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



నవతెలంగాణ - పటాన్ చెరు

బీఆర్ఎస్ పటాన్‌చెరు అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని సోమవంశ క్షత్రియులు ప్రకటించారు. గురువారం పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన సోమవంశ క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ నాయకులు నగేష్, గడ్డపోతారం ఎంపీటీసీ జానా బాయి, మంగంపేట సర్పంచ్ ప్రశాంతి నరేందర్, సంఘం అధ్యక్షులు బాలేరావు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ జైత్వల కృష్ణ, రూపేరావు సురేందర్, సారా శేఖర్,ఉన్నాల బాలకృష్ణ,రూపేరావు నరేందర్, శెట్టి వరంగల్ రవి, రూపేరావు మహేందర్, జైత్వల నవీన్,సతీష్, బోరదా నర్సింగ రావు, ప్రభాకర్,ఉన్నాల నాగరాజు, శ్రీనివాస్, జైత్వల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం నిల్వలపై సమాచారం ఇవ్వాలి

ఎక్సైజ్ శాఖ అధికారి ఎండీ అబ్దుల్ రజాక్

నవతెలంగాణ-మెదక్



అక్రమ మద్యం నిల్వలపై సమాచారమిచ్చి ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా సహకరించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి ఎండీ.అబ్దుల్ రజాక్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2023 కోడ్ అమలులో భాగంగా మద్యం అక్రమ నిల్వ, అక్రమ గోడౌన్, డంప్‌లు, మద్యం అక్రమాలకు సంబంధించిన ఇతర అంశాల తక్షణ చర్య కోసం మెదక్ జిల్లా కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఇప్పటి వరకు 210 కేసులు నమోదయ్యాయని, 60 మందిని అరెస్టు చేశామన్నారు. 335.66 లీటర్ల మద్యం, 125 లీటర్ల బీరును, 1.05 కిలోల ఎండు గంజాయి, 7 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 18004252523, మెదక్ జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 9441401084 కు సంప్రదించాలని సూచించారు. ఇది 24 గంటలు పని చేస్తుందని తెలిపారు.

చిన్నఘణపూర్ పాఠశాలలో మాక్ పోలింగ్

నవతెలంగాణ-కొల్చారం



మండలంలోని చిన్నఘణపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు మాక్ పోలింగ్ (నమూనా ఎలక్షన్)ను విజయవంతంగా నిర్వహించారు. ఆరు నుంచి పదోతరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఎన్నికలో పోటీదారులుగా.. ఓటర్లుగా.. ఎన్నికల సిబ్బందిగా.. పోలీసులుగా విధులు నిర్వహించి అలరించారు. అనంతరం విద్యార్థులకు ఎన్నికల విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్‌ను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎజాజ్ సుల్తానా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ శంకర్, ఉపాధ్యాయులు సీతారాం, రమణ కుమార్, సంగయ్య, సిద్ది రాములు, మహేష్ కుమార్, రుక్మేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సెంట్రింగ్ తాపీ మేస్త్రి కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో గురువారం నూతన సెంట్రింగ్ తాపీ మేస్త్రి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాపీ మేస్త్రి అధ్యక్షునిగా గర్గుల ప్రవీణ్, ఉపాధ్యక్షుడిగా గర్గుల బాబు, ప్రధాన కార్యదర్శిగా మ్యాకల బాలరాజ్, కార్యదర్శి కంది యాదగిరి, కోశాధికారి కొమ్మట ఆనంద్, తోపాటు సలహాదారులను సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గరుగుల స్వామి, కొమ్మాట బాబు, దండు పోచయ్య మాసుల నాగరాజు, తాడెం మల్లేశం, శ్రీశైలం, దండు నరేష్, కొమ్మాట సుధాకర్ చింతకాయల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



నవతెలంగాణ-నర్సాపూర్ : విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హనుమంతపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన మృతుడి కుటుంబ సభ్యుల, పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. హనుమంతపూర్ గ్రామానికి చెందిన గొల్ల కృష్ణ (48) ఆవు తప్పిపోవడంతో ఆవును వెతికేందుకు గురువారం తెల్లవారుజామున ఉదయం 5 గంటల ప్రాంతంలో ఆవును వెతికేందుకు బయల్దేరారు. ఎద్దు శ్రీరాములుకు చెందిన పొలం వద్ద విద్యుత్ వైరు తెగి కింద పడింది. ఇది గమనించని గొల్ల కృష్ణ విద్యుత్ తీగపై ఎడమ కాలు పెట్టడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి వెళ్లి కృష్ణ మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. అయితే మృతుడి కుటుంబ సభ్యులను బిజెపి అభ్యర్థి మురళీధర్ యాదవ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కాంగ్రెస్ వస్తే కష్టాల్లో పడుతాం

నవతెలంగాణ -పాపన్నపేట



బీఆర్ఎస్‌కు ఓటేస్తే అభివృద్ధి బాటలో నడుస్తాం, కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాల పాలవుతామని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం పాపన్నపేట మండలం పరిధిలో ని ఆర్కేల, తమ్మాయిపల్లి, నార్సింగి, బాచారం, సీతానగరం, బాచారం, గాజులగూడెం, ఎంకేపల్లి తదితర గ్రామాల్లో పద్మా దేవేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, మళ్లీ అధికారంలోకి వస్తే ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలతో పాటు, మ్యానిఫెస్టోలో పెట్టిన మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అడుగడుగున కష్టాలు ఎదుర్కొంటామని వివరించారు. ముందుగా మండల పరిధిలోని కొత్తపల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సోములు, ఏడుపాయల దేవస్థానం కమిటీ చైర్మన్ బాలా గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగన్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, గడిల శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మెదక్



మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. మైనంపల్లి రోహిత్‌కు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని రోహిత్ సతీమణి శివాని విజ్ఞప్తి చేశారు. గురువారం మెదక్ పట్టణంలోని 6, 7, 8 వార్డులలో మాజీ మున్సిపల్ చైర్మెన్ కొండన్ సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్ రావు, అహ్మద్, లల్లూ, మున్నా, మైసన్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. మైనంపల్లి రోహిత్ తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి శివాని వార్డుల్లోని ప్రతి ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేయబోయే అభివృద్ధి, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై క్షుణ్ణంగా వివరించారు. ప్రతి వార్డుల్లో ఏదోఒక సమస్య ఉంటుందని, స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమి కనిపిస్తలేదన్నారు. వార్డుల్లో మురికి కాల్వలు, రోడ్లు లేక వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు కాలనీ వాసులు విన్నవించుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మైనంపల్లి రోహిత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

కేసీఆర్ పాలనలోనే అనేక సంక్షేమ పథకాలు

నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునితా లక్ష్మారెడ్డి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)





రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునితా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలోని పోతారం, తుపాకుల పల్లి, పర్కిబండ, గౌతోజిగూడ గ్రామాలలో బుధవారం రాత్రి ఇంటింట ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్‌లతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు దళిత బందు, బీసీ బందు, మైనారిటీ బందులాంటి పథకాలను తీసుకువచ్చి వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందే విదంగా చేస్తున్నారన్నారు. ఒకే సారి అందరికి ఇవ్వడం సాద్యంకాదు కాబట్టి వివడతల వారిగా ప్రతి ఒక్కరికి ఇచ్చి ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పీటిసి పబ్బ మహేష్‌గుప్త, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వీరేష్, పర్కిబండ సర్పంచ్ పూల అర్జున్, గౌతోజిగూడ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్, మాజీ జడ్‌పీటిసి నారాగౌడ్, ఎంపీటీసి చింతల శ్రీలత ఆనంద్, నర్సింలు, నాయకులు కర్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొల్చారం : ఆడబిడ్డగా అడుగుతున్నా.. ఆదరించి గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మండలంలోని కొంగోడు, జలాల్పూర్, అంసాని పల్లి, వసురాం తండా, వెంకటాపూర్, పోతంశెట్టిపల్లి, అప్పాజీపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డితోకలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ఎడారిగా ఉన్న భూములను సస్యశ్యామలం చేసేందుకు మంజీర, హల్దీవాగుపై చెక్ డ్యాముల నిర్మాణం చేపట్టి సాగునీరు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జడ్పీటీసీ మేఘాల సంతోష్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, గౌరీశంకర్, యాదాగౌడ్, సంతోష్ రావు, అంజనేయులు, దేవన్నగారి శేఖర్, ఉదయ వేమారెడ్డి, సావిత్రి రెడ్డి, వెంకట్ గౌడ్, చిట్యాల యాదయ్య, సత్యనారాయణ, రవితేజ రెడ్డి, మాదవి శ్రీశైలం, మురళి గౌడ్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు





నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్ఎస్ పార్టీలోకి ఇతర పార్టీల నాయకులు వచ్చి చేరుతున్నట్టు పార్టీ నాయకులు పురం రవిముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం కాళ్ళాకల్లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపి పార్టీకి చెందిన సుమారు పది మంది యువజన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి నాయకులు పురం రవిముదిరాజ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన బీజేపి నాయకులు హర్షవర్ధన్‌గౌడ్, మండల యువమోర్చా ఉపాధ్యక్షులు ప్రసాద్, ఓబిసి సెల్ వైస్ ప్రసిడెంట్ కొత్తూరు కార్తీక్, గ్రామ యువత అధ్యక్షులు నిఖిల్, బీజేవైఎం జనరల్ సెక్రటరి, మరియు యువకులు కుమ్మరి బాబు, గంగాధర్, ఎల్లంపేట వినోద్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏషం నాగరాజు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-కొల్చారం

బీఆర్ఎస్ పార్టీలోకి వివిధ పార్టీల నాయకులు గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో చేరారు. పైతర కాంగ్రెస్ సర్పంచ్ వెల్మ కన్నె సంతోష ఎల్లేశంతోపాటు పలువురు గులాబీ కండువా కప్పుకున్నారు. అదేవిధంగా కొల్చారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు భాస్కర్, బబ్లుతోపాటు పలువురు చేరారు. ఇకనుంచి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

మనస్థాపంతో ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



జీవితంపై విరక్తి చెంది మనస్థాపనతో యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని లింససాన్ పల్లి గ్రామానికి చెందిన చాకలి అరుణ్ 20 మృతి చెందాడు. మృతుని తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఆనంద్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఒక అమ్మాయి రెండు సంవత్సరాలుగా అరుణ్‌ను ప్రేమిస్తున్నాను, డబ్బులు తేవాలని ఒత్తిడి తీసుకురావడంతో మనస్థాపానికి గురయ్యాడు. ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని మృతుని తండ్రి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆస్పత్రి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు.

రూ.97,100ల నగదు పట్టివేత

నవతెలంగాణ-నిజాంపేట : ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీల్లో భాగంగా గురువారం పోలీసులు చేసిన వాహనాల తనిఖీలో రూ.97,100ల నగదును స్వాధీనపర్చుకున్నారు. వరంగల్ హనుమకొండ చైతన్యపురి కాలనీకి చెందిన వ్యక్తి వెంకటరత్నం వద్ద నగదు దొరికినట్లు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకపోయినా డబ్బులు స్వాధీనం చేసుకుంటామన్నారు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పంజా విజయ్ కుమార్

నవతెలంగాణ-మెదక్



మెదక్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా నిజాంపేట జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్‌ను ఖరారు చేస్తూ ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. మెదక్ ఎమ్మెల్యే టిక్కెట్ కోసం హైకోర్టు న్యాయవాది రాజశేఖర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, పరిణీత, నందు జనార్ధన్ రెడ్డి, నందారెడ్డి పోటీ పడినప్పటికీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన విజయ్ కుమార్‌కు బీజేపీ అధిష్టానం టిక్కెట్ కేటాయించింది. ఉన్నత విద్యావంతుడైన పంజా విజయ్ కుమార్ విదేశాల్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగాన్ని వదిలి ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంలో స్వదేశానికి తిరిగి వచ్చారు. ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని కార్పొరేట్ హంగులతో తీర్చిదిద్దారు. పలు సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన విజయ్ కుమార్ 2018 ఎన్నికల్లో నిజాంపేట జెడ్పీటీసీగా అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఇదే క్రమంలో రాజకీయ బిక్ష పెట్టిన వారే అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, బీసీ నాయకులకు సముచిత స్థానం కల్పించడం లేదని ఆరోపిస్తూ స్థానిక ఎమ్మెల్యే దంపతులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ జూలై 28న బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బీసీ నాయకుడు జెడ్పీటీసీ పంజా విజయ్‌కు బీజేపీ అధిష్టానం మెదక్ టిక్కెట్ కేటాయించడంతో రాజకీయ సమీకరణాలు మారే అవకాశాలు ఉన్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

సంబరాలు చేసుకున్న బీజేపీ కార్యకర్తలు

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రానికి చెందిన జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్‌ను మెదక్ బీజేపీ అభ్యర్థిగా ప్రకటించడంతో మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద ఆ పార్టీ నాయకులు టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. పంజా విజయ్ కుమార్ జిందాబాద్, బీజేపీ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం టిక్కెట్ కోసం దాదాపు 50 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఒక బీసీ నాయకునికి టికెట్టు కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నవత్ రాజేంద్రప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, రామయంపేట మండల ఇన్చార్జి తీగల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, జాల పోచయ్య, ప్రధాన కార్యదర్శి నరేష్, కార్యదర్శులు శేఖర్, శంకర్, బూతు అధ్యక్షులు స్వామి గౌడ్, రాజు, కనకరాజు, కుమార్, రమేష్, జిబి స్వామి, వికాస్, నరేష్, శ్రీకాంత్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ

బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-మద్దూరు

బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని జనగామ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి అన్నారు. గురువారం మద్దూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, అధ్యక్షతన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. సీఎం కేసీఆర్ పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీని మూడోసారి అధికారంలోకి తేవడం ఖాయమన్నారు. నాయకులు కార్యకర్తలు కలిసి పనిచేసి బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి లక్ష మెజార్టీ తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడిగ కృష్ణారెడ్డి,వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం,జనగామ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి,ఉప సర్పంచ్ ఎండి అలీ,పీఏసీఎస్ మండల నాయకులు నల్ల బాల్ రెడ్డి, జంగిటి కమలాకర్,గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం,మాజీ ఎంపీటీసీ బూరుగు నర్సింలు,మాజీ ఉపసర్పంచ్ లు నీలా బాలకృష్ణ,గవ్వల గణేష్, నాయకులు రాచకొండ సాయిలు, బోయిని మనోహర్, బోయిని రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

దుబ్బాకలో త్రిముఖ పోటీ

- పోటాపోటీగా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గంలో అభ్యర్థులు పేర్లను అధిష్టానం ప్రకటించడంతో గ్రామాల్లో ప్రచారం జోరందుకుంది. మిరుదొడ్డి మండలంలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం చేస్తుండటంతో పండుగ వాతావరణం కనిపిస్తోంది. పార్టీల మ్యానిఫెస్టోలను చూపిస్తూ ఓటర్లకు వివరిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆసుపత్రి పాలుకావడంతో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తండ్రి గతంలో ఎలాంటి అభివృద్ధి చేశాడో ఓటర్లకు వివరిస్తున్నారు. తనను గెలిపిస్తే ప్రజా గొంతుకనవుతాయని బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావ్ ఓటర్లకు వివరిస్తున్నారు.

బైండోవర్‌ను ఆపాలి



నవతెలంగాణ-సిద్దిపేట

పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులపై కేసులు నమోదు చేయడం సహజమేనని, వాటిని సాకుగా చూపి కార్యకర్తలను సిద్దిపేట పోలీసులు భయభ్రాంతులకు గురి చేయడం , బైండోవర్ చేయడం సరైన పద్ధతి కాదని బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని సిబ్బందికి బైండోవర్ పేరిట ఇబ్బందులు చేయవద్దని శ్రీకాంత్ రెడ్డి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా ఇచ్చిన పిలుపుమేరకు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాలు చేస్తారని, కేసులవ్వడం సహజమేనని, వరుసగా నేరాలు చేసే వారి మాదిరిగా కార్యకర్తలకు, నాయకులకు బైండోవర్ నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. అధికారులు ఇప్పటికైనా ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసమే ఆరు గ్యారంటీ పథకాలు

- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్



నవతెలంగాణ-కోహీర్

పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను మేనిఫెస్టోతో విడుదల చేసిందని జహీరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కోహీర్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో కనీసం రోడ్లు సౌకర్యాలు కల్పించలేదన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో ఇంకా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, కనీసం రోడ్లు సౌకర్యం కల్పించలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు, నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రం కోసం కొట్లాడగా కేవలం కెసిఆర్ వల్లే తెలంగాణ వచ్చినట్లు ప్రచారం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ 6గ్యారంటీ పథకాలను విడుదల చేసిందన్నారు. బీఆర్?ఎస్? ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జహీరాబాద్? నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ ను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలు ప్రవేశ పెడతామని హామీ ఇచ్చారు. ఎన్నికలు వచ్చిలప్పుడు వచ్చే బీఆర్?ఎస్? నాయకులను ప్రజలెవరూ నమ్మవద్దని, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని గెలిపించాలని ప్రజలకు ఆయన అభ్యర్థించారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్?తో సాధ్యమవుతుందని, అందుకు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అంతకు ముందు కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి ఘనస్వాగతం పలికారు. అంతరం గ్రామంలో చర్చి, దర్గా, అయా దేవాలయాలను దర్శించుకొని ప్రార్థనలు, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిజాం కంటే పెద్ద నియంత కేసీఆర్

- తెలంగాణ యువత జీవితాలతో ఆటలు
- మోసం చేయడం కాంగ్రెస్‌కు రాదు
- రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి
- దామోదర్ రాజనర్సింహ



నవతెలంగాణ-జోగిపేట: తెలంగాణ రాష్ట్రంలో నిజాం కంటే పెద్ద నియంత కేసీఆర్ అని, తెలంగాణ యువత జీవితాలతో ఆటలాడుకుంటున్నాడని మాజీ ఉప ముఖ్య మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం రాత్రి జోగిపేటలో నియోజకవర్గస్థాయి యువ గర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం దేశ అభివృద్ధి కోసం పాటుపడుతుందని, కెసిఆర్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ కళాశాకారం చేసింది సోనియా గాంధీ అని ఆయన మరోసారి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆనాడు కోస్తా ఆంధ్ర నుంచి బొత్స సత్యనారాయణ, రాయలసీమ నుంచి కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ నుంచి తెలంగాణ వానిని వినిపించింది దామోదర్ రాజనర్సింహ అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో దళితుల హక్కులను కాలరాస్తూ, దళిత సంక్షేమాన్ని పక్కనపెట్టి ఎన్నికల సమయంలో దళితులకు ఆకర్షణ హామీలను ఇస్తూ వారిని విస్మరిస్తున్నారని ఆయన అన్నారు. దళితులకు 25 లక్షల ఎకరాల భూములను పంచింది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. మళ్లీ తెలంగాణకు ఆరు గ్యారెంటీలను సోనియాగాంధీ తీసుకు వచ్చిందని, వాటిని తప్పకుండా అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీది అన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక రోడ్డున పడ్డారన్నారు. 15 సార్లు పేపర్ లీకేజీలు తెలంగాణలో కావడం లక్షల ఉద్యోగాల భర్తీ ఎందుకు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పా లన్నారు. రాష్ట్రంలో బెల్టు షాపుల ద్వారా 40 లక్షల కో ట్ల ఆదాయం వస్తుందంటే ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.1.30 లక్షల కోట్లతో కాలేశ్వరం ప్రాజెక్టుకు ఎందుకు అయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాబోవు ఎన్నికల్లో యువత నిబద్ధతతో ఉండి ఆలోచనతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ను తరిమికొట్టడం ఖాయమన్నారు. అందోలు నియోజకవర్గం లో తాను ఎంతో అభివృద్ధి చేశానని, సింగూరు జలాలు, జేఎన్టీయూ, అనేక విద్యాసంస్థలను తీసు కువచ్చానని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా కబ్జాలు, భూ దందాలు జరుగుతున్నాయన్నారు. అందోల్ నా తల్లి లాంటిది అని, జీవితాంతం ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకే ఉంటారని ఆయన తెలిపారు. ప్రజలు ఎన్నికల్లో ఆలోచన చేసి చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందు స్థానిక క్లాక్ టవర్ నుంచి వేలాదిమంది యువకులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామోదర కూతురు త్రిష, తెలంగాణ జర్నలిస్టు నాయకులు విట్టల్, ఓయూ విద్యార్థి నాయకులు సునీల్, రిటైర్డ్ ఇంజనీర్ విట్టల్, రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, డి. శంకర్, సురేష్, హరికృష్ణ, వెంకటేశం, మల్లేశం, ప్రవీణ్, సంగమేశ్వర్ గౌడ్, వినయ్, రమేష్ గౌడ్, కౌన్సిలర్ చిట్టిబాబు, నాయకులు సంగమేశ్వర్, శ్రీధర్, మధు, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలు కేసీఆర్ వైపే



నవతెలంగాణ-గజ్వేల్

అన్ని సామాజిక వర్గాలు సీఎం కేసీఆర్ వైపు ఉండాలని నిర్ణయించుకోవడం గొప్ప విషయమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ కేసీఆర్‌కు భారీ మెజార్టీ కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు.. లక్ష మెజార్టీతో కేసీఆర్ గెలుపొందడం ఖాయమన్నారు. అన్ని సామాజిక వర్గాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించడం, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అందించినట్లు గుర్తు చేశారు. బీజేపీ, కాంగ్రెస్‌లు ఎన్నికల ముందు వచ్చి వెళ్లిపోయే పార్టీలన్నారు. మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు ప్రజలు బీఆర్ఎస్‌కు వేటు వేయాలని కోరారు.

ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించేందుకు సమావేశం ఏర్పాటు చేశామని కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య అన్నారు. గురువారం ప్రజ్ఞాపూర్‌లో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజలకు ఇప్పటివరకు ఎలాంటి కష్టాలు లేవన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ నమ్ముకొని ప్రజలు ఓట్లేస్తే కనీసం మూడు గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని రైతులు రోడ్లు పైకి వస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేసిందని మూడోసారి అధికారం వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.

రేకుర్తి లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- కంటివైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మంజుల



నవతెలంగాణ-బెజ్జంకి

కంటి చూపును ప్రసాదిస్తున్న రేకుర్తి లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని సర్పంచ్ ద్యావన పల్లి మంజుల హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యలయంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల ప్రారంభించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ కంటి వైద్య నిపుణులు చింతల ప్రభాకర్ రోగులను పరిక్షించి శస్త్ర చికిత్స కోసం రేకుర్తి లయన్స్ క్లబ్ ఆస్పత్రికి తరలించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు భరత్ సింగ్,కార్యదర్శి కొండ శ్రీనివాస్, కోశాధికారి సత్తయ్యసుదర్శన్ రెడ్డి, మోహన్ రెడ్డి,గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివసేన యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని శివసేన యూత్ నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం నిర్వహించుకున్నారు. నూతన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి,ఉపాధక్షుడు,సహయ కార్యదర్శిగా గుభిరే శ్రీనివాస్,ఎలిగే సతిశ్,గుభిరే హరిప్రసాద్,అంతటి రాకేశ్, గుభిరే చంద్రం ఎన్నికయ్యారు.మా ఎన్నికకు సహకరించిన శివసేన యూత్ సభ్యులకు నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మూడోసారి కేసీఆర్ గెలుపు ఆపలేరు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి సీఎం కేసీఆర్ గెలుపును ఎవరూ ఆపలేరని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పగటి కలలు కంటున్నారన్నారు. కోట్లాది రూపాల అభివృద్ధి పనులు చేపట్టి దేశంలోనే గజ్వేల్ అభివృద్ధి ప్రత్యేకత చాటుకుందన్నారు. పద్మశాలి సామాజిక వర్గం కేసీఆర్‌కు మద్దతుగా నిలుస్తుందన్నారు. గజ్వేల్ పట్టణంలో పద్మశాలి భవనం అసెంబ్లీ భవనంను తలపిస్తుందని గుర్తు చేశారు. అన్ని సామాజికవర్గాలు కేసీఆర్‌కు సంఘీభావంగా నిలుస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు వచ్చే పరిస్థితి లేదన్నారు.

దామన్న విజయం ఖాయం

- యువగర్జనకు భారీగా తరలి వెళ్లిన యువత

నవతెలంగాణ-పుల్కల్

అందోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ, ఆయన కూతురు త్రిష దామోదర్ గురువారం జోగిపేట పట్టణంలోని శ్రీరామ కళ్యాణ మండపంలో యువగర్జన కార్యక్రమం నిర్వహించారు. పుల్కల్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ యువకులు భారీ ఎత్తున జోగిపేట పట్టణానికి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దామన్న గెలుపు ఖాయమన్నారు. ఇప్పటికే అధికార పార్టీకి చెమటలు పుట్టాయని, రాబోయే 28 రోజుల్లో బీఆర్ఎస్ నాయకులకు మరింత వణుకు పుట్టడం ఖాయమన్నారు. రాబోయే ఎన్నికల్లో అందోల్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీ వాళ్లు ఎన్ని ప్రలోభాలు పెట్టిన ఎంత మద్యం డబ్బు పంచిన ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చెయ్యి గుర్తుకు ఓటు వేసి దామోదర్ రాజనర్సింహను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చౌటకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ పుల్కల్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో పాగా ఎవరిదో?

- అన్ని ప్రాంతాలకు నిలయం పటాన్‌చెరు

బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీ

నవతెలంగాణ-రామచంద్రాపురం

విభిన్న ప్రాంతాలు, సంస్కృతులకు నిలయమైన పటాన్చెరువు నియోజకవర్గంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పాగా ఎవరు వేస్తారు.. ఏ పార్టీ అధికారం చేజెక్కించుకుంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది. పటాన్చెరు నియోజకవర్గం దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలకు నిలయమైన పారిశ్రామికవాడ. దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రజలు ఇక్కడ నివాసం ఉంటున్నారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరుపొందిన ప్రాంతం. ఇక్కడ ఉన్న ఎన్నో పరిశ్రమలో వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలకు చెందిన వారు ఉద్యోగరీత్యా వచ్చి సెటిల్ అయ్యారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించడంతో ఇక్కడ కూడా టిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గూడెం మహిపాల్ రెడ్డి గెలుపొందారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో సైతం మహిపాల్ రెడ్డి రెండోసారి గెలుపొందారు. ఇప్పుడు మూడోసారి మళ్లీ టికెట్ ఆయనకే ప్రకటించడంతో హ్యాట్రిక్ విజయం సాధించాలని నియోజకవర్గం మొత్తం తిరుగుతూ ప్రచారం సాగిస్తున్నారు. ఒకప్పుడు సంగారెడ్డి నియోజకవర్గంలో ఉన్న పటాన్చెరు ఇదే పట్టణానికి చెందిన కే.సత్యనారాయణ బీజేపీ తరపున విజయం సాధించారు. పటాన్చెరు కొత్త నియోజకవర్గం ఏర్పడిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లో టీ.నందీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో సైతం టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. మూడోసారి హ్యాట్రిక్ విజయం కోసం బిఆర్ఎస్ పార్టీ తరపున మహిపాల్ రెడ్డి రంగంలో ఉన్నారు. బిజెపి తరపున టీ. నందీశ్వర గౌడ్ కు టికెట్ లభించగా, కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ ఇంకా అధిష్టానం ఎవరినీ ప్రకటించలేదు. గతసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున కాట శ్రీనివాస్ గౌడ్ కు టికెట్ లభించగా రెండో స్థానంలో నిలిచారు. ఈసారి కూడా ఆయన తీవ్రస్థాయిలో టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. బిఆర్ఎస్ టికెట్ ఆశించి భంగపడ్డ నీలం మధు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు మధ్య టికెట్ ఎవరికి వస్తుందో వేచి చూడాలి..... మొత్తంమీద బిఆర్ఎస్ , బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ ఉండటంతో పటాన్చెరువు ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి. మినీ ఇండియా గా పేరుగాంచిన పటాన్చెరువు నియోజకవర్గంలోని రామచంద్రాపురం, పటాన్చెరు, అమీన్పూర్, జిన్నారం, గుమ్మడిదల ఐదు మండలాల్లో కలిపి మొత్తం 3,90,704 మంది ఓటర్లు ఉన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి

- పార్టీకి ద్రోహం చేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే
- కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించే బాధ్యత మనందరి
- మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ - చేగుంట

ప్రతి కార్యకర్త బార్డర్లో సైనికుల్లాగా పనిచేసి దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని, గులాబీ జెండా ఖచ్చితంగా ఎగరవేయాలని, వంద ఓట్ల ఇంచార్జి లు పార్టీ గెలుపుకు కర్త కర్మ క్రియ అని, గెలుపు వారి పైనే ఆధారపడి ఉందని వైద్య ఆరోగ్య మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. చేగుంట మండలం వడియారం గ్రామం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన దుబ్బాక నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల బూత్ కమిటీల సమావేశానికి ముఖ్య అతిధి గా మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సమావేశానికి సుమారు 7000 మంది హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ ప్రభాకర రెడ్డి ఆరోగ్య పరిస్థితి చూస్తే బాధ అనిపిస్తుంది, మాట్లాడలేక పోతున్నారని బాధ పడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని, ఇది జీర్ణించుకోలేని విరుపాక్ష పార్టీలు బురజ రుద్రాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు ఇచ్చామని, ఈ పథకాలు ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వలేదని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి మూడు గంటల కరెంటు ఇచ్చినామని, ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా సరిగ్గా చేయలేదన్నారు. దుబ్బాక ప్రజలు కూడా ఉప ఎన్నికలలో రఘునందన్ రావు ను గెలిపించి తప్పు చేశామని బాధ పడుతున్నారని, ఈ సారి ఆ తప్పు చేయమని అంటున్నారని అన్నారు. కార్యకర్తలతో గెలుపు కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా హరీష్ రావు సమక్షం లో వేరే పార్టీల నుంచి భారీగా చేరిక లు జరిగాయి. ఎంపీపీ మసుల శ్రీని వాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్,సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, రాజ్ గోపాల్, సుభాష్ రెడ్డి, గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, బూత్ కమిటీ అధ్యక్షులు, నాయకులు,నర్సింగ్ మండల ఎంపీపీ సబిత, జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి,అధ్యక్షులు మైలరం బాబు కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

రూ.28.31 లక్షల అక్రమ మద్యం సీజ్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గం లో నిర్వహించిన పలు ఎక్సైజ్ దాడుల్లో రూ.28.31 అక్రమ మద్యం సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ పేర్కొన్నారు. కర్ణాటక తెలంగాణ సరిహద్దుల్లో నిర్వహించిన దాడులు 332 లీటర్ల క్రమ మద్యం, 20 లీటర్ల బీరు, 16578 లీటర్ల కల్లు, 12,280 నాటుసారకు వినియోగించే బెల్లం పాకం పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మొత్తం సరుకు విలువ రూ.28,31,141 ఉంటుంది. నియోజకవర్గ పరిధిలోని కోహీర్, మొగడంపల్లి, చిరాకుపల్లి, హుస్నెళ్ళి మార్గాల్లో అక్రమంగా తరలిస్తున్న సరుకును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఈ సరుకు పట్టుబడినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమ మద్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు .

135 మంది బైండోవర్

నియోజకవర్గ పరిధిలో 135 మంది పాత నేరస్తులను స్థానిక తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసినట్లు చెప్పారు. ఎన్నికల సందర్భంగా వారిని చేసామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ టాస్క్, ఫోర్స్ చెక్పోస్ట్ బృందం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్థానిక కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నవతెలంగాణ-జగదేవపూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదేవ్‌పూర్ ఇన్‌చార్జి రాధాకృష్ణశర్మ తెలిపారు. గురువారం మండలం పరిధిలోని సతాయగుడ, మునిగడప గ్రామాల్లో పార్టీ ప్రచారాన్ని మండల పార్టీ అధ్యక్షులు పనిగట్ల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి చేశారు. మండల నాయకులు అందరూ కూడా పార్టీ ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు కెసిఆర్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. మనం ఓటు వేసేది రాష్ట్ర ముఖ్యమంత్రి కి అన్న సంగతి మరిచిపోకూడదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిని మనం గెలిపించి తెలంగాణ రాష్ట్రానికి అందించాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తు తెలిపారు. అంతాయగుడ గ్రామంలో భూ సమస్యలు ఉన్నాయన్న సంగతి తెలుసునని వచ్చేముందు మంత్రి తో మాట్లాడి వచ్చానని రాధాకృష్ణశర్మ గ్రామం ప్రజలకు తెలిపారు. ఎన్నికల అనంతరం భూ సమస్యలను పరిష్కారం చేసే బాధ్యత నాదేనని మహిళలకు భరోసా ఇచ్చారు. జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు కావ్య దర్గయ్య, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి , కొండపోచమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ జగదేవపూర్ కర్ణాకర్, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు ,స్థానిక గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్, సర్పంచ్ బాల్ లక్ష్మీ ఐలయ్య, జిల్లా నాయకులు బాలయ్య, మాజీ ఎంపిటిసి మమతా భాను, నాయకులు హరి, శివలింగం, నాగయ్య, నర్సింలు, రాములు, జైపాల్ రెడ్డి,స్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వసంత్‌కు బీజేపీలో ఛేదు అనుభవం



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గం నుంచి ఎలాగైనా పోటీ చేయాలని అన్ని విధాలా ప్రయత్నాలు చేసినా సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్‌కు అన్నింటా చుక్కెదురే అయింది. గురువారం బీజేపీ అభ్యర్థుల జాబితాలో ఢిల్లీ వసంత్ పేరు లేదు. అందోల్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఉపముఖ్యమంత్రి సోదరుడు రామచెందర్ దామోదర్‌కు జహీరాబాద్ టికెట్ టికెట్ కేటాయించడంతో ఢిల్లీ వసంత్‌కు ఛేదు అనుభవమే ఎదురైంది. రెండు సంవత్సరాల నుండి నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందేందుకు ప్రయత్నాలు చేసి సఫలీకృతమైన వసంత్ వివిధ పార్టీలలో టికెట్టు సంపాదించడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలున్నాయి. రాజకీయ అవగాహన లోపమా? ఆవేశమా? చంచల మనస్తత్వమా? ఆయనను చివరికి ఏ పార్టీ నుంచి కూడా టిక్కెట్ లభించకుండా చేశాయని ఆయన సన్నిహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ వినోద్‌తో సన్నిహితంగా ఉంటూ కేసీఆర్ కుటుంబానికి అన్ని విధాలా సేవలతోపాటు వివిధ పత్రికల్లో వ్యాసాలు కూడా రాసి ఆ పార్టీని ఏ స్థాయికి తీసుకువెళ్లారో అందరికీ తెలిసిందే. కేసీఆర్ కుటుంబంపై ఎక్కడైనా ఏమైనా ఆరోపణలు వస్తే వాటిని ఖండించడమే లక్ష్యంగా పెట్టుకున్న వసంత్ బీఆర్ఎస్ నుండి తనకే టికెట్ వస్తుందని ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సిట్టింగ్ శాసనసభ్యులకే టికెట్టు కేటాయించిన బీఆర్ఎస్ అధిష్టానం వసంత్ తో చర్చలు జరిపి ఎక్కడో ఒకచోట న్యాయం చేస్తామని నమ్మ బలికారు. తన లక్ష్యం శాసనసభకు పోటీ చేయడమేనని ఆ పార్టీకి రాజీనామా చేసిన వసంత్ తక్షణమే ఈటెల రాజేందర్ సమక్షంలో కేంద్రమంత్రి అమిత్ షా వద్దకు వెళ్లి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇక బిజెపి టిక్కెట్టు తనకే వస్తుందని, అధిష్టానం ప్రకటించడమే తరువాయి అని నియోజకవర్గంలో ఆయన సన్నిహితులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. చివరికి బిజెపి టికెట్టు కేటాయించకపోవడంతో ఢిల్లీ వసంత్ పరిస్థితి కుడిదలో పడ్డ ఎలుకలా మారిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నుంచి తాను త్వరలో తన ప్రణాళికను ప్రకటిస్తానని తన అనుచరులకు వీడియో మెసేజ్ పంపించారు. జహీరాబాద్ వచ్చి ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి మరి.

ప్రభాకరన్న క్షేమంగా రావాలని ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-తొగుట

దుండగుని చేతిలో అత్యాయత్నానికి గురైన ఎంపీ త్వరగా కోలుకోవాలని గురువారం కర్నాన్‌పల్లి ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా మండల కురుమ సంఘం అధ్యక్షుడు దేవునూరి పోచయ్య మాట్లాడుతూ హైదరాబాద్‌లోని యశోదా ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కర్నాన్ పల్లి ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించామని తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యం తో క్షేమంగా తిరిగి రావాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి ఘనవిజయం అందించాలని కోరుకున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షుడు కనికి ప్రవీణ్,గ్రామ శాఖ ఉపా ధ్యక్షుడు ఏళ్ళం గౌడ్,కృష్ణ,వెంకటేష్, రమణ రెడ్డి,నవతేజ్ గౌడ్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

సీఎం కేసీఆర్‌కు లక్ష మెజార్టీ తీసుకొస్తాం

- మున్సిపల్ కౌన్సిలర్ మూడో వార్డు. వరలక్ష్మి



నవతెలంగాణ-గజ్వేల్

కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మూడో వార్డు కౌన్సిలర్ మరకంటి వరలక్ష్మి కనకయ్య అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు రావన్నారు. మూడో వార్డులో భారీ మెజార్టీ తీసుకొస్తామన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా మూడోసారి అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. కాంగ్రెస్ మాటలు మాత్రమే చెప్తుందన్నారు. రైతు బీమా, రైతుబంద్, కల్యాణ్‌లక్ష్మి, షాదీ ముబారక్ ఇంకా అనేక పథకాలు రాబోతున్నాయన్నారు. ప్రతి కార్యకర్త సీఎం కేసీఆర్ విజయానికి నడుం బిగిస్తున్నట్లు చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో రెండు రోజులుగా ప్రచారం జోరుగా చేస్తున్నామన్నారు.

అందోల్ బీజేపీ అభ్యర్థిగా బాబుమోహన్





నవతెలంగాణ-పుల్కల్

బాబుమోహన్ గత కొన్ని నెలలుగా అందోల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పర్యటించడమే కాకుండా గ్రామ గ్రామాన బీజేపీ జెండాలను ఎగురవేశారు. అనంతరం పలు గ్రామాలలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మధ్యనే మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య కూడా నియోజకవర్గంలో తిరుగుతూ తమకే అధిష్టానం అందోల్ నుంచి టికెట్ వస్తుందని ఆశించిన బాలయ్యకు నిరాశే ఎదురయింది. నిన్నటి వరకు రాజకీయ సన్యాసం తీసుకుంటున్నానని చెప్పిన బాబు మోహన్ విషయంలో అధిష్టానం అలర్ట్ అయి గురువారం అందోల్ నుండి బాబు మోహన్ పోటీలో ఉంటారని ప్రకటించింది. దీంతో ఇక్కడి భాజపా నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు. మరోవైపు బాలయ్యవర్గం బాబు మోహన్ పట్ల అసంతృప్తిగా ఉంది. ఇది ఎంతవరకు దారితీస్తుందో లేచి చూడాల్సిందే.

నిబంధనలకు విరుద్ధంగా నగదు తీసుకెళ్లొద్దు



నవతెలంగాణ-మిరు దొడ్డి

ఎన్నికల నిబంధనలకు విరుద్ధం గా నగదును తరలిస్తుండగా అధికారు లు పట్టుకున్న ఘటన మిరుదొడ్డి మండలంలో చోటు చేసుకుంది. నగదును సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేసినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ మల్లేశం, ఎస్సై నరేష్ తెలిపారు. గురు వారం మిరుదొడ్డి మండలం అల్వాల చౌరస్తా వద్ద అధికారులు వాహనాల తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనం పై వెళ్తున్న జంగపల్లి గ్రామానికి చెందిన నరసింహులు వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీ చేశారు. వాహనంలో మూడు లక్షల 49 వేల రూపాయలు గుర్తించారు. ఎలాంటి రసీదులు లేకపోవడంతో డబ్బును సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డబ్బులను తీసుకువెళ్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎవరైనా మద్యం, డబ్బులు తీసుకువెళ్లిన, ఓటర్లకు పంచిన సమాచారం అందించాలన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజల సహకరించాలని కోరారు.

24వ వార్డులో అధిక పోలింగ్

- కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు



నవ తెలంగాణ - సిద్దిపేట

మనకు ప్రత్యర్థితో పోటీ కాదని, మెజారిటీతోనే పోటీ ఉంటుందని, అన్ని వార్డుల కంటే 24వ వార్డులో అధిక పోలింగ్ శాతం కావాలని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు అన్నారు. గురువారం 24వ వార్డుల మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజుతో కలిసి వార్డుస్థాయి బూతు కన్వీనర్లు, వంద ఓట్ల ఇన్‌చార్జిలు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట భారస అభ్యర్థి మంత్రి హరీశ్ రావు గెలుపు ఖాయమన్నారు. సిద్దిపేట నియోజకవర్గ ఓటర్లు హరీశ్ రావుని ఎంత మెజారిటీతో గెలిపించుకోవడం అనేదే ముఖ్యమన్నారు. సిద్దిపేట పట్టణంలో అన్ని వార్డులలో పోలింగ్ శాతం పెరగాలని, అన్ని వార్డుల కౌన్సిలర్లు ఆ దిశగా తమ వార్డు బూతు స్థాయి కన్వీనర్లను, వంద ఓటర్ల ఇంచార్జిలను ప్రతి వార్డులో క్రమం తప్పకుండా ప్రజల వద్దకు వెళ్లి మన కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట పట్టణంలోని అన్ని వార్డుల కంటే 24 వ వార్డులోనే అధిక పోలింగ్ శాతం అయ్యేలా చూడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో ఒక కుటుంబ సభ్యుడు మంత్రి అని, ఆపదలో ఉన్న, సంతోషంలో ఉన్న మనకు మొదట గుర్తుకు వచ్చే వ్యక్తి మంత్రి హరీశ్ రావు అని అన్నారు. అందరికి వెన్నుదన్నుగా నిలిచే గొప్ప మనసున్న నాయకుడు మంత్రి హరీశ్ రావు ను భారీ మెజారితో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, గుండ్ల యోగేందర్, ఎడ్ల అరవింద్ రెడ్డి, కో-అప్షన్ సభ్యులు సత్తయ్య జిల్లా సివిల్ సప్లై సభ్యులు నాయకం వెంకటేష్, వార్డు పార్టీ అధ్యక్షుడు రామచందర్ రావు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కవాతు నిర్వహించిన పోలీసులు



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలోని నకిరెకొమ్ముల, శ్రీరాములపల్లి, తంగళ్ళపల్లి, శనిగరం గ్రామాలలో గురువారం ప్రధాన వీధులగుండా కేంద్ర బలగాలు, పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించుకునేందుకు కేంద్ర బలగాలతో కలిసి పోలీస్‌లు ప్రజలకు భరోసా కల్పిస్తూ కవాతు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా స్వచ్ఛందంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీస్ కేంద్ర రాష్ట్ర బలగాలను వినియోగించుకొని శాంతి భద్రతలను కాపాడుటకు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కిరణ్, ఎస్సై తిరుపతి, కానిస్టేబుల్‌లు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఏపీఎం శ్రీనివాస్ అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్, బంజరు పల్లె గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపిఎం శ్రీనివాస్ ప్రారంభించారు. ఏ గ్రేడ్ రూ.2203 మద్దతు ధర, బి గ్రేడ్ రూ.2180 ల మద్దతు ధర ఉందన్నారు. గ్రామాలలోని రైతులు వరి ధాన్యాన్ని దలార్లకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విజయ్, సిసి రవీందర్, కార్యదర్శులు ఎల్లయ్య శ్రీలత, వివో అధ్యక్షులు మౌనిక, రమా, దీపిక వివోఏలు కనకతార, పుల్లె లక్ష్మి, మమత రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దాం



మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవ తెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం రిమ్మనగూడా గ్రామంలో మండల అధ్యక్షుడు బెండే మధు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా కేసీఆర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. సంక్షేమ పథకాలకు కేరాఫ్‌గా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ పంగ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ జె.వెంకటేష్ గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపి కృష్ణా గౌడ్, సమన్వయ సమితి సభ్యులు పందారి రవీందర్ రావు,మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, బొల్లారం ఎల్లయ్య, వెంకట్ నర్సింహారెడ్డి, నాయకులు రమేష్ గౌడ్ , బిమప్ప, కనకయ్య శ్రీనివాస్, మురళి, బాల్ రాజు గౌడ్, రవి, సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏఈఆర్ఓ



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాల ను ఏఈఆర్ఓ శ్యామ్ పరిశీలించారు. గురువారం మండల పరిధిలోని రేగులపల్లి, పోతారం, చీలాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లోని మౌలిక సదుపాయాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.

సతీష్ అన్నను గెలిపించుకుందాం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పార్టీలకతీతంగా మనమందరం కలిసి కట్టుగా ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించుకుందామని గురువారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న కోరారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో పంపిణీ చేస్తూ, హుస్నాబాద్ అభివృద్ధిపై వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్లు కొంకటి నళిని దేవి, శ్రీమతి వాలా సుప్రజా నవీన్ రావు,గుల్ల రాజు బొజ్జ హరీష్ ,మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న , ఐలేని శంకర్ రెడ్డి,యండి ఆయూబ్, ఎండి అన్వర్ పట్టణ అధ్యక్షుడు ,వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెట్లపై నుంచి జారిపడి యువకుడి మృతి



నవతెలంగాణ-దుబ్బాక

ప్రమాదవశాత్తు మెట్లపై నుంచి కాలుజారి కింద పడ్డ ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలో జరిగింది. ఎస్ఐ వి.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన కొట్టె శ్యాం సుందర్ (35) కారు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.గతనెల 17 న రాత్రి 9:30 గంటలకు వాకింగ్ చేస్తున్న క్రమంలో మెట్లపైనుంచి కాలుజారి కిందపడ్డాడు. బలమైన గాయాలు కావడంతో సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి అటునుంచి మెరుగైన వైద్యానికి ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ గురువారం ఉదయం 2 గంటల ప్రాంతంలో మృతిచెందాడు. మృతుని భార్య కొట్టె స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ గంగరాజు తెలిపారు.

భౌతిక శాస్త్రంలో భవానికి ఓయూ డాక్టరేట్ పట్టా



నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర హబ్‌లో భౌతిక శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కళాశాల యన్‌సీసీ ఆఫీసర్ గా పని చేస్తున్న లెఫ్టినెంట్ మచ్చ భవానికు గురువారం ఉస్మానియా విశ్వ విద్యాలయం నిర్వహించిన 83 వ కన్వోకేషన్లో అడోబ్ సీఈఓ శంతన్ నారాయణ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ చేతుల మీదుగా డాక్టరేట్ లభించింది. 2017 లో ఉస్మానియా విశ్వ విద్యాలయం నందు పిహెచ్‌డీ అడ్మిషన్ పొంది, సాలిడ్ కంపోసిట్ పాలిమర్ ఎలక్ట్రోలైట్ తయారీ క్యారెక్టరిజషన్‌లపై పరిశోధనని ప్రొఫెసర్ యం. ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్తి చేసి తన పీహెచ్‌డీ ని పూర్తి చేశారు. సాధారణంగా గృహిణిగా ఇంటిపనులు చేస్తూ ఉద్యోగం చేయడం కష్టం. అలాంటిది 5 సంవత్సరాలుగా భౌతిక శాస్త్ర అధ్యపకురాలిగా మరియు యన్ సీసీ అధికారిగా చేస్తూ భౌతిక శాస్త్రంలో రీసెర్చ్ వర్క్ పూర్తి చేసి పీహెచ్‌డి పూర్తి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ భవానిని ఈ సందర్భంగా తన నిర్విరామ కృషికి, పట్టుదలకు, సమయపాలన ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి మరియు కళాశాల బృందం అభినందించారు.

మంత్రి హరీష్ రావుకే మా మద్దతు



నవతెలంగాణ-నంగునూరు

మంత్రి, సిద్దిడిపేట బీఆర్ఎస్ అభ్యర్థి తన్నీరు హరీష్ రావుకే తమ ఓట్లు అంటూ వివిధ కుల సంఘం నాయకులు పేర్కొన్నారు. మా మద్దతు హరీష్ రావుకే అంటూ నంగునూరు మండల పరిధిలోని జేపీ తండా, తిమ్మాయిపల్లి కుల సంఘాల నాయకులు ఏకగ్రీవ తీర్మాణాన్ని బీఆర్ఎస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలకూ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భిక్షపతి నాయక్, ఏల లతా కృష్ణ, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాగుల సారయ్య, వేముల వెంకట్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్వీ మండల శాఖ అధ్యక్షుడు గోవిందారం రవి మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

భక్తుల పాలిటి కల్పతరువు కార్య సిద్దేశ్వర స్వామి



కుప్పా శ్రీపాద శర్మ

నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేటలోని చర్విత మెడోస్‌లో నిర్మించిన శ్రీపాద కార్యసిద్దేశ్వర స్వామి దేవాలయం భక్తుల పాలిట కల్పతరువుగా మారనుందని దత్తక్షేత్రం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ కుప్పా శ్రీపాద శర్మ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం క్షేత్ర రాంపూర్‌లోని శ్రీపాద శ్రీవల్లభ దత్తక్షేత్రం నుంచి స్పటిక లింగం, దత్తాత్రేయ స్వామి విగ్రహాలు, దత్త పాదుకలను గురువారం అంగరంగ వైభవంగా సిద్దిపేటకు తరలించారు. ఈ సందర్భంగా దత్తక్షేత్రం వ్యవస్థాపకులు కుప్పా శ్రీపాద శర్మ దంపతులు, చర్విత మెడోస్ సీఎండీ జీడిపల్లి హరికృష్ణ దంపతులు దత్యక్షేత్రంలోని కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహాలను పూలరథంపై ఊరేగింపుగా భక్తులు భజనలతో, మహిళలు మంగళ హారతులతో దత్తక్షేత్రం నుంచి సిద్దిపేట మండలం బూరుగుపల్లి గ్రామంలోని చర్విత మెడోస్ నిర్మించిన శ్రీపాద కార్యసిద్దేశ్వర స్వామి దేవస్థానానికి తరలించారు.. అనంతరం చర్విత మెడోస్ సీఎండి జీడిపల్లి హరికృష్ణ మాట్లాడుతూ రోబోటిక్ త్రీడీ టెక్నాలజీ తో దేవాలయాన్ని నిర్మించామని ఇందులో ప్రధాన ఆలయం చితురప్రాకారంలో ఉండగా ఇరువైపులా మోదక ఆకారంలో హేరంభగణపతి, తామర మొగ్గ భువనేశ్వరి అమ్మవారి ఆలయాలను నిర్మించామన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కట్టాలి

నవతెలంగాణ-కోహెడ

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమ పథకాలతో గత 9 సంవత్సరాలుగా ఎంతో అభివృద్ధి చెందిందని, అభివృద్ధిని చూసే ప్రజలు పట్టం కట్టాలని మండల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కొక్కుల రమేష్, కొక్కుల సురేష్, మాజీ సర్పంచ్ గాజె శ్రీధర్, అనంతరములు, సుతారి కనకయ్య, యామ రాజు, గుండా శ్రీనివాస్, ముక్కెర కేతవ్వ ఉప్పలయ్య, బానోతు సక్రూ, బొలుమల్ల శ్యామల ఎల్లయ్య, బీనవేణి వాణి లక్ష్మయ్య మాజీ సర్పంచ్ పొన్నాల శంకర్, చిట్యాల బాలరాజు, తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్, పాము శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, చుంచు రేఖ శ్రీనివాస్, బండారి బాలరాజు, బర్మ రజిత ఎల్లయ్య పాల్గొన్నారు.

సతీషన్న గెలవాలని పూజలు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలో గిరిజన బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సతీష్ కుమార్ మూడవ సారి హైట్రిక్ విజయం సాధించాలని మండల కేంద్రంలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోధరువాగు తండా, మాంజా నాయక్ తండ, చౌడు తండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల అధ్యక్షులు మాలోత్ నరసింహ నాయక్, తిరుపతి నాయక్, లక్కు, రాజు నాయక్, కృష్ణా నాయక్, జోహార్ నాయక్, లాలూ, తిరుపతి నాయక్, మోహన్ నాయక్, శీను నాయక్, నవీన్ నాయక్, వీరన్న నాయక్, సుమన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త ప్రభాకర్ రెడ్డి క్షేమంగా తిరిగి రావాలి

నవతెలంగాణ-తొగుట

ఎంపీని హత్య చేయాలని కుట్రతో దుండగుడు దాడి చేయడం బాధాకరమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ దుండగుని చేతిలో దాడిలో హత్యాయత్నంకు గురై హైదరాబాద్ లోని యశోదా ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందు తున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కర్నాన్ పల్లి ఎల్లమ్మ దేవాల యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-దుబ్బాక

బీజేపీ, బీఆర్ఎస్‌ల నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలయ్యాయి. గురువారం కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో రాజక్కపేట గ్రామానికి చెందిన 80 మంది బిఆర్ఎస్,బిజెపి నాయకులు,మహిళలు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లోకి చేరిన కాంగ్రెస్ దుబ్బాక మండలాధ్యక్షుడు కొంగర రవి, ఉపాధ్యక్షుడు రగోత్తంపల్లి నరేందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ఏసురెడ్డి, మున్సిపల్ జనరల్ సెక్రెటరీ మంద శ్రీనివాస్, రాజశేఖర్‌లకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

పొన్నం వెంటే మేముంటాం



నవతెలంగాణ-అక్కన్నపేట

పొన్నం ప్రభాకర్ వెంటే వేముంటామని గిరిజన తండాల ప్రజలు అంటున్నారు. గురువారం అక్కన్నపేట మండల కేంద్రంలోని చౌడుతాండ, బోదర్వాగు తాండ , మన్యా నాయక్ తాండాల్లో కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల గురించి వారికి వివరించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, కాంగ్రెస్ హయాంలోనే గిరిజన తండాలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య నాయకులు గుగులోతు రాజు నాయక్, అర్జున్ నాయక్, నకీర్తి మునిరాజ్, టైగర్ శ్రీను నాయక్, రాజ్ కుమార్ నాయక్, శ్రీకాంత్ , జగన్ నాయక్, నరేష్ నాయక్, భూక్యా విఠల్ నాయక్, మహిళలు, పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కాంగ్రెస్ పార్టీతోనె సాధ్యం

నవతెలంగాణ-కోహెడ

నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి పొందాలంటే కాంగ్రెస్ పార్టీతోనె సాధ్యమని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు బస్వరాజు శంకర్, మండల అధ్యక్షుడు మంద ధర్మయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాచూరి శ్రీనివాస్‌రావు, ప్రధాకార్యదర్శి ఏళ్ళబోయిన శ్రీకాంత్, పిడిశెట్టి సాయి, మాంకాళి రాజ్‌కుమార్, ప్రశాంత్, అజయ్, సంపత్, బొల్లి అరుణ్‌కుమార్, ధర్మేందర్, ప్రశాంత్, మహేష్, శంకర్, చెందు, రజనీకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలపై అధికారులతో ఏసీపీ సమీక్ష



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రారంభం కానుంది. గురువారం హుస్నాబాద్ ఏసీపీ సతీష్ నామినేషన్ వేసే హుస్నాబాద్ ఐఓసీ బిల్డింగును సందర్శించారు. హుస్నాబాద్ ఏసీపీ సతీష్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ 3 తేదీ నుంచి 10 వరకు ఐఓసీ బిల్డింగ్ ఆవరణ 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించమన్నారు. అభ్యర్థి మరో నలుగురు మొత్తం ఐదుగురు మాత్రమే నామినేషన్ వేయడానికి ఐఓసీ బిల్డింగ్‌లకు రావాలని సూచించారు. ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలని సూచించారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ కిరణ్, ఎస్ఐ మహేష్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈసారి చెరుకు క్రషింగ్ అయ్యేనా ?



నవ తెలంగాణ - న్యాల్‌కల్

ఆరుగాలం కష్టపడి పండించిన చెరుకు పంటపై ఆధారపడి ఉన్న రైతులకు ప్రతి సంవత్సరం ఛేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. మండలంలో అధికంగా చెరుకు పంట సాగు చేస్తున్నారు. మెటల్‌కుంట, రేజింతల్, మిర్జాపూర్(బి), హదునూర్, కొత్తూరుబీలో చెరుకు సాగు చేస్తున్నారు. కొత్తూరు (బి)లోని చక్కెర ఫ్యాక్టరీ ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడంతో రైతులు అయోమయంలో పడుతున్నారు. పెండింగ్ చెరుకు బకాయిలు చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొత్తూరు (బి) చెరుకు ఫ్యాక్టరీ క్రషింగ్ ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

నేడు మంత్రి హరీశ్‌రావు జహీరాబాద్ రాక



నవతెలంగాణ జహీరాబాద్

ఈ నెల 3వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు మంత్రి హరీశ్‌రావు జహీరాబాద్ పట్టణానికి చేరుకొని ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మాణిక్ రావు తెలిపారు. గురువారం పట్టణంలోని ఎస్ కన్వెన్షన్ లో మంత్రి హరీష్ రావు సభ ఏర్పాట్లను టిఎస్ఐడిసి చైర్మన్ మహమ్మద్ తనివిర్ డి సి ఎం ఎస్ చైర్మన్ శివకుమార్, నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి దేవి ప్రసాద్ ల తో కలిసి పరిశీలించారు. ఈ సభకు నియోజకవర్గం నుండి 3000 మంది ముఖ్య కార్యకర్తలు హాజరవుతున్నట్లు తెలిపారు.

ప్రతి సంవత్సరం జాబ్ మేళా

బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం యువకులకు ప్రత్యేకంగా జాబ్ మేళా నిర్వహిస్తామని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం సభ్యులు , కలబ్ గుర్ గ్రామ యువకులు చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సందీప్ కుమార్ , హరి కుమార్ ,దత్తు ,చైతన్య , శివ ప్రసాద్ , సాయి , అజాం ఖాన్ , ఫాయాజ్, నజీర్, రాజ మల్లేశం ,రమేష్ సర్దార్ వీరితో పాటు 150 మంది వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ లో చేరారు. కార్యక్రమంలో గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి ,మాజీ జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, మం.పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మందుల వరలక్ష్మి, నక్క నాగరాజ్ గౌడ్ , మల్ల గౌడ్, పండరి నాథ్ ,అజయ్ ,పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణతో శనగ పంట అధిక దిగుబడి



నవతెలంగాణ జహీరాబాద్

తెగుళ్ల నివారణతో శనగ పంట అధిక దిగుబడి సాధ్యమని సదాశివపేట వ్యవసాయ అధికారి ప్రేమలత అన్నారు. గురువారం చిన్న హైదరాబాద్ లో జీవ శిలీంద్ర లేబరేటరీ సదాశివపేట వ్యవసాయ అధికారి ప్రేమలత రైతులకు , కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన కళాశాల విద్యార్థులకు క్షేత్రస్థాయిలో ఈ యొక్క జీవ సిలింద్ర నాశనల ఉత్పాదకాల తయారీ విధానం వాటిని వాడే విధానం పై అవగాహన కల్పించారు .ఈ యొక్క ఉత్పత్తులు ప్రభుత్వ లాబరేటిల్లో సరైన పరిమాణంలో తయారు చేస్తారని ఈ యొక్క ఉత్పత్తులు వాడడం చేత కంది, అల్లం, శనగ మొదలగు పంటల్లో వెండి తెగులు నివారణ చేయబడతాయని డెమో ద్వారా వివరించారు. తాము రైతులతో మమేకమై వారు పాటించే వివిధ వ్యవసాయ పద్ధతులను పరిశీలించి చాలా విషయాలు నేర్చుకున్నామని విద్యార్థినులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ ,విద్యార్థులు అక్షయ ,కావ్య అఖిల ,లోకేశ్వరి ,మనస్వి ,మేఘన ,మౌనిక ఆర్తి, దివ్య దీక్షిత ,లిమ్రా రైతులు అశోక్ మచ్చేందర్ నర్సింలు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ చాటిన గీతం విద్యార్థులు



నవతెలంగాణ - పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని విద్యార్థులు క్రీడా పోటీలలో తమ ప్రతిభ చాటి అసాధారణ విజయాలను సాధించారు. స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ లోని బీఏ సైకాలజీ విద్యార్థిని అనఘా పాయ్ ప్రతిష్ఠాత్మక ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ - 2023 మహిళల డబుల్స్ విభాగంలో మూడవ స్థానాన్ని సాధించింది. ఆమె అద్భుత ప్రదర్శన, దృఢ సంకల్పం ఆమెకు ఈ విజయాన్ని సాధించి పెట్టాయి. మరోవెపు, గీతం హైదరాబాద్ క్రికెట్ జట్టు అత్యంత పోటీతత్వంతో కూడిన ఏకలవ్య-2023



పేరిట హెదరాబాద్ లోని ఎంజీఐటీ కళాశాల నిర్వహించిన అంతర్ కళాశాలల క్రీడా పోటీలలో విజేతగా నిలిచి, తొలి స్థానాన్ని చేసుకుంది. జట్టు అసాధారణ నైపుణ్యాలు, కృషి, అంకితభావం వారిని ఉన్నత స్థాయికి చేర్చి, క్రికెట్ రంగంలో గీతం ఓ శక్తిగా మార్చింది. అటు విద్యతో పాటు ఇటు క్రీడలలో కూడా రాణించడం ద్వారా గీతం విద్యార్థులు తమ అంకితభావం, ప్రతిభ, కృషిని ప్రదర్శించారు.గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, వివిధ స్కూల్ల అధినేతలు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పలువురు విజేతలుగా నిలిచిన అనఘా పాయ్, గీతం హైదరాబాద్ క్రికెట్ బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వారి అద్భుత విజయం విశ్వవిద్యాలయానికి గౌరవం, గుర్తింపును తీసుకురావడమే గాక, గీతమ్ లోని ఔత్సాహిక క్రీడాకారులందరికీ ప్రేరణగా నిలిచిందన్నారు.విద్యార్థుల సమగ్రాభివృద్ధిని గీతం డీమ్డ్ వర్సిటీ ప్రోత్సహించడమే గాక, అత్యాధునిక సౌకర్యాలు, అంకిత భావం, నిబద్ధతతో కూడిన అధ్యాపకుల సహకారంతో, విద్యార్థులు వివిధ రంగాలలో రాణించడానికి తోడ్పడుతోంది.

కాసాల పీఏసీఎస్ సొసైటీపై వివక్ష



నవ తెలంగాణ హత్నూర

చైర్మన్ తీరుతో కాసాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి తీవ్ర నష్టం వాటిల్లింది. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కాసాల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ దామోదర్ రెడ్డి వ్యవహార శైలితో ప్రతి సంవత్సరం లక్షల రూపాయల నష్టం వాటిల్లే ప్రమాదం నెలకొంది. కాసాల పీఏసీఎస్ రెడ్డి ఖానాపూర్ కాసాల గ్రామాల మధ్య లాభాల్లో ఉంది. చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన దామోదర్‌రెడ్డి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అరబిందో కెమికల్ ఫ్యాక్టరీ సహాయ సహకారాలతో నడిచే జై కిసాన్ ప్రైవేటు సంస్థకు మేలు కలిగేలా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాసాల పిఎసిఎస్ నుంచి బదిలాయించడం పట్ల స్థానికంగా గల డైరెక్టర్లు రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కెసిఆర్ హరీష్‌రావుకు అత్యంత సన్నిహితుడైన దామోదర్‌రెడ్డి తన పలుకుబడితో కాసాల సొసైటీని నీరుగారిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఏకపక్షంగా అధికార బలంతో తీసుకున్న నిర్ణయాన్ని డైరెక్టర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన కాసాల ప్రాథమిక సహకార సంస్థ చైర్మన్‌గా కొనసాగుతూ ప్రైవేట్ రంగ సంస్థ అయిన మాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న జై కిసాన్ చీఫ్ ప్రమోటర్‌గా కొనసాగుతూ ఆ సంస్థాకు లబ్ది చేకూరేలా నిర్ణయాలు తీసుకోవడం పట్ల తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. దామోదర్ రెడ్డి నిర్ణయం వెనకకు తీసుకోకపోతే ధర్నా రాస్తారోకో చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్త కార్యాచరణ చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయమై డీసీఓను వివరణ కోరగా ప్రభుత్వ రంగ సంస్థ నిర్వీర్యం చేసి ప్రైవేట్ రంగ సంస్థకు ధాన్యం కొనుగోలు కేంద్రం అప్పజెప్పడంపై తనకు సమాచారం లేదని తెలిపారు..

విరాళం అందజేసిన టిఎస్టిపిసి చైర్మన్ భిక్షపతి



నవతెలంగాణ జోగిపేట

జోగిపేటలోని 3వ వార్డులో మల్లన్న స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గురువారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. 3వ వార్డు బీ ఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రు.21 వేలు వీరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, చైర్మన్ మల్లయ్య, వర్తక సంఘం నాయకులు చింతకుంట బిక్షపతి, కమిటీ సభ్యులు కుమారస్వామి, వెంకటేశం, నాగరాజు, లక్ష్మణ్, మల్లేశం, రమేష్, శివశంకర్, శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, బిర్లా శివ శంకర్, పాల్గొన్నారు.

ఎన్నికల అధికారికి ఫిర్యాదు



నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మండలం కేంద్రం ఎలక్షన్ రిటర్నింగ్ అధికారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా బిఆర్ఎస్ శాసనసభ అభ్యర్థి యొక్క ఫోటోలు గవర్నమెంట్ కొనుగోలు కేంద్రం ఫ్లెక్సీ బ్యానర్ పై ఎం భూపాల్ రెడ్డి, పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్, మంత్రి హరీష్ రావు, ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఫోటోలు ఉన్నాయని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రం కల్హార్ మండలం కిష్టపూర్ గ్రామంలో ఏర్పాటు చేయడం ఎన్నికల నియమ నిబంధనలను విరుద్ధం అని అన్నారు. కావున తక్షణమే విచారణ చేసి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అనర్హులుగా ప్రకటించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు భోజ రెడ్డి, సర్పంచ్లు బ్రహ్మానందరెడ్డి, శేరి రాజు, సంజు పటేల్, వెంకట్ నాయక్ మాజీ సర్పంచ్ లు , ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ, మాజీ ఎంపిటిసి అర్జున్, యాదయ్య, అంజయ్య, సంజీవరెడ్డి, శ్రీనివాస్, బాబు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో సీపీఐ పోటీ

జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజక వర్గంలో సీపీఐ అభ్యర్థి శాసనసభకు పోటీలో దిగనున్నట్లు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ తెలిపారు. గురువారం జహీరాబాద్‌లో సీపీఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో సయ్యద్ జలాలుద్దీన్ సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జహీరాబాద్‌లో కచ్చితంగా గెలిచి తీరుతామని, ప్రతిపక్షాలకు ముచ్చెమ్టలుపట్టిస్తామన్నారు. జాతీయ కమిటీ ఆదేశానుసారం నియోజకవర్గం నుంచి సిపిఐ అభ్యర్థి పోటీలో ఉంటారన్నారు. సిపిఐ అభ్యర్థి గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, అజర్, సులేమాన్, శ్యామ్, రామ్ మునుగాల పాల్గొన్నారు.

రాజశ్యామల యాగంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఎర్రవలిలో గల సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ గత రెండు రోజులు రాజ్య శ్యామల యాగం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. గురువారం మర్కుక్ మండలంలో ఎంపీపీ తాండ పాండు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండలాద్యక్షులు కరుణాకర్ రెడ్డి, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు హజరైయారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రజాప్రతినిధులను ఆప్యాయంగా పలకరించారు. ఈ ఎర్రవల్లి సర్పంచ్ బాగ్య బిక్షపతి, ఎంపీటీసీ తుమ్మ ధనలక్ష్మి కృష్ణ, జగదేవపూర్ పీఏసీఎస్ చైర్మన్ కమ్మరి బాల్‌రాజు, నాచారం మాజీ చైర్మన్ హరిపంతులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య, మొర్సు కరుణాకర్ రెడ్డి, తదితరులున్నారు.

అవయవ దానం పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

అవయవదానం దాని ప్రత్యేకత అనే అంశంపై గురువారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపంలోని సురభి సైన్స్ వైద్య విజ్ఞానిక హాస్పటల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ నేత్ర అవయవ శరీర దాతల సంఘం అధ్యక్షులు ఈశ్వర లింగం మాట్లాడుతూ మానవ శరీరంలో అవయవాలు అతి ముఖ్యమైనవని అవయవ దానం అంతకంటే ముఖ్యమైందని అన్నారు. అవయవదానంపై లేనిపోని అపోహలు పెట్టుకోకుండా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ గోదావరిఖని స్పందన సంస్థ సూర్యాపేట అమ్మ నేత్ర అవయవ శరీర దాతల సంఘం హైదరాబాద్ సభ్యులు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, గుండా రమేష్, కిషోర్ ,కృష్ణచంద్, పిచ్చిరెడ్డి, నాగేశ్వర్, వీఆర్వో పరుశరాములు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ నిజాయతీగా ఓటు వేయాలి

జైళ్ల శాఖ మాజీ డీజీ వీకే సింగ్



నవ తెలంగాణ-కంది

ప్రతి ఒక్కరూ నిజాయతీగా ఓటు వేయాలని జైళ్ల శాఖ మాజీ డీజీ వీకే సింగ్ అన్నారు. జైళ్ల శాఖ మాజీ డీజీ వీకే సింగ్ సిటిజన్ ఫోరం ఏర్పాటు చేశారు. గురువారం సంగారెడ్డి రురల్ పరిధిలోని జనప్రియ హొటల్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'అన్ని రాజకీయ పార్టీలు ప్రలోభపెట్టే తప్పుడు వాగ్దానాలు చేస్తారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి. ప్రజలు కళ్లు తెరవండి. ఎన్నికల్లో కులం, మతం, మద్యం, డబ్బు ప్రాతిపదికన కాకుండా ఏ పార్టీ అభ్యర్థి అయినా అభ్యర్థి నిజాయితీ, మంచితనం ఆధారంగా ఆ పార్టీ నాయకుడికైనా ఓటు వేయాలి. మనకు వారు వేసేది భిక్ష కాదు. ఉపాధి, ఉన్నత విద్య, ఆరోగ్యం, అవినీతి రహిత పరిపాలన కావాలి' అని అన్నారు. భారత దేశంలో 28 కుటుంబాలే రాజకీయంగా పాలన చేస్తున్నాయని తెలిపారు. కుటుంబ పాలనతో ప్రజాస్వామ్యం నలిగి పోతోందన్నారు. మనకు మంచి పాలన చేసే వ్యక్తులకు ఓటు వేయాలన్నారు. తన మొదటి పోస్టింగ్ సంగారెడ్డి ఎస్పీగా 1995-97 మధ్య కాలంలో పని చేశానని, అందుకే పోరాటం యిక్కడినుంచే మొదలు పెట్టానని తెలిపారు. పోలీస్ వ్యవస్థ మారాలన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడం... ప్రజలలో మార్పు తేవడం కోసం ముందుకు సాగుతున్నాని తెలిపారు.

ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి





నవతెలంగాణ-జోగిపేట

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని గురువారం స్థానిక క్లాక్ టవర్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పాండు, నోడల్ అధికారి బాలాజీ, సీఐ నాగరాజు, తహశీల్దార్ అంటోనీ, ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి, ఎస్ఐ అరుణ్ కుమార్, కమినర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పటాన్ చెరులో అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ అసెంబ్లీ ఎన్నికల్లో స్వచ్ఛందంగా ప్రలోభాలకు ఇవ్వకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పటాన్‌చెరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి దేవుజా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం పటాన్‌చెరు పట్టణంలో ట్రాన్స్ జెండర్లు, వికలాంగులతో కలిసి ఎన్నికల అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుజా మాట్లాడుతూ తమ ఓటును నమోదు చేసుకోవడమే కాకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో ట్రాన్స్‌జెండర్స్, వికలాంగులు, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొని ఓటింగ్ శాతం పెంచే విధంగా బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారిని జ్యోతి రెడ్డి, జిహెచ్ఎంసి ఉప కమిషనర్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, మీడియా నోడల్ అధికారి బన్సిలాల్ ఏపీఎంలు ట్రాన్స్ జెండర్లు, వికలాంగులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి యోగాకు ఎంపికైన గంగారం విద్యార్థిని



నవతెలంగాణ -కొండాపూర్

మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాల విద్యార్థిని షణ్ముఖ ప్రియ జాతీయ స్థాయి యోగాకు ఎంపకయ్యారని ప్రధానోపాధ్యాయులు పండరినాయక్ తెలిపారు. సిద్దిపేట లో జరిగిన 67వ రాష్ట్ర స్థాయి ఎస్ జీ ఎఫ్ యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 17 సంవత్సరాల బాలికల విభాగంలో ఎంపికైందని, ఈనెల చివరి వారంలో త్రిపుర లో జరిగే పోటీలలో పాల్గొంటుందని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి బాలికను శాలువాతో సత్కరించి, మెమెంటో ప్రదానం చేశారు. సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ కాంతయ్య, ఎస్ఎంసి చైర్మన్ లలిత, ఉప సర్పంచ్ మహబూబ్ హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

రైతులు కంట్రోల్ రూంను ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-మెదక్

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు సంబందించిన కంట్రోల్ రూంను రైతులు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు కలిసి వరి ధాన్యం కొనుగోలుకు సంబదించిన కంట్రోల్ రూమ్‌ను ప్రారంభిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కంట్రోల్ రూమ్ ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9281103685, జిల్లా సహకార శాఖ కార్యాలయం సిబ్బంది, జిల్లా గ్రామీణబివృద్ధి శాఖ కార్యాలయం సిబ్బంది, లారి ట్రాన్స్పోర్ట్ సిబ్బంది కంట్రోల్ రూమ్ నందు అందుబాటులో ఉంటారన్నారు. ఈ సేవలను రైతులు వినియోగించుకొని ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తిన పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, మేనేజర్, సివిల్ సప్లేస్ హరికృష్ణ, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ సాదిక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన ఆలయాన్ని అభివృద్ధి చేయాలి

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని గొట్లమిట్ట గ్రామంలో శ్రీ వరసిద్ధి లింగేశ్వర ఆలయాన్ని ప్రభుత్వం, ప్రజలు అభివృద్ధి చేయాలని ప్రముఖ నటుడు, దర్శకుడు, రచయిత తనికెళ్ళ భరణి అన్నారు. గురువారం మండలంలోని గొట్లమిట్ట గ్రామంలో వరసిద్ధి లింగేశ్వర ఆలయ పునర్నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్‌శర్మ, పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య, వాస్తుశిల్పి శివనాగిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 800 సంవత్సరాల నాటి కాకతీయ మహారాజులచే నిర్మించబడిన ఆలయమని ఈ గ్రామంలో కొలువై ఉండడం అదృష్టంగా భావించాలన్నారు. అతి ప్రాచీన ఆలయాలు చాల అరుదని ఇలాంటి ఆలయ అభివృద్ధికి గ్రామస్థులు కలిసి కట్టుగా సహకరించాలన్నారు. రానున్న రోజులలో ఇక్కడి ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందని వారు ఆకాంక్షించారు. అనంతరం వరసిద్ధి లింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ ఛైర్మన్ చింతలపల్లి ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి చింతలపల్లి పెద్ద తిరుపతిరెడ్డి, సర్పంచ్ బొలుమల్ల చంద్రయ్య, అర్చకులు సందీప్‌శర్మ, నాయకులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

నేడు మర్కుక్‌లో ఈటల పర్యటన

నవతెలంగాణ-మర్కుక్

నేడు మర్కుక్ మండలంలో బీజేపీ గజ్వేల్ అభ్యర్థి, హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి ఈటల రాజేందర్ పర్యటించనున్నారని బీజేపీ మర్కుక్ మండల ఇంచార్జి మాజీ జెడ్పిటీసీ సింగం సత్తయ్య తెలిపారు. గురువారం మర్కుక్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ పర్యటనలో భాగంగా మండలంలోని గణేష్ పల్లి, నర్సన్నపేట ఎర్రవల్లి, గంగాపూర్, యూసఫ్ ఖాన్ పల్లి మీదుగా మర్కుక్ వరకు బీజేపీ కార్యకర్తలతో బైక్ ర్యాలీ ఉంటుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో రంగనాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బీజేపీ పార్టీ కార్యాలయంలో ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తోడుపునూరి రమేష్, బీజేపీ నాయకులు అప్పాల మల్లేశం, అంజిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పత్తి మహేష్, ఎగోండ, దశరథ, ప్రవీణ్, తదితరులున్నారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

నవతెలంగాణ-నర్సాపూర్

త్వరలో జరుగు నున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని నేటి నుం చి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అవుతుందని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని శుక్రవారం నుంచే నామినేషన్ల స్వీకరణ ఉదయం 11 నుంచి సాయంత్రం మూడు గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. అంతేగాక నామినేషన్ల డిపాజిట్లు ఓ సి బి సి అభ్యర్థులకు 10వేలు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 5వేలు డిపాజిట్ల నగదు రూపంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ నామినేషన్లతో పాటు బీఫాం అఫిడవిటి కుల ధ్రువీకరణ ఇతర సర్టిఫికెట్లను జత చేయవలసి ఉంటుందా అన్నారు. ఆర్డీవో కార్యాలయం చుట్టూ ప్రక్కల 100 మీటర్ల వరకు ఆంక్షలు విధించబడ్డాయని తెలిపారు. ఈ నామినేషన్ల స్వీకరణ చేసే సమయంలో అభ్యర్థి తోపాటు ఐదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నామినేషన్ల స్వీకరణ నేటి నుంచి పదవ తారీకు వరకు ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఏవో సదానందం తాసిల్దార్ కమలాద్రి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఆ మామ

....

దేశంలోనే రాష్ట్రం ఆదర్శం

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్రంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయని, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం పథకాలను కాపీ కొట్టే పరిస్థితి ఉందని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, మాజీ టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పన్యాల భూపతిరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్ ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే ఇక్కడి ప్రజలు ఆర్థిక అభివృద్ధి చెందారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ నరాల ప్రభావతి పెంటయ్య రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్, మాజీ సర్పంచ్ సంజీవ, మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, నాయకులు పురం రవిముదిరాజ్, రైతు బందు కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, కాళ్ళాకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, యువత నాయకులు రాహుల్‌రెడ్డి, జావేద్‌పాషా, అఫ్సర్, ఉపసర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, మన్నె ధర్మెందర్, సత్యనారాయణ, మహెందర్‌గౌడ్, మెట్టు సుధాకర్‌రెడ్డి, రంగాయిపల్లి సర్పంచ్ నాగభూషణం, పొట్టొల్ల వెంకట్‌గౌడ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభం

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేగుంట

ఉప ఎన్నికల్లో చేగుంట, నార్సింగి మండలాల్లో భారీ మెజార్టీతో గెలిపించారని, ప్రస్తుత ఎన్నికల్లో విజయాన్ని సాధిస్తున్నామని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. చేగుంట మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయం గురువారం కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. అనంతరం కసన్‌పల్లి గ్రామానికి చెందిన సుమారు 150 మంది వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దుబ్బాకలో అంతిమ విజయం రఘునందన్ రావుదేనని, నిరంతరం పేద ప్రజల కోసం, వారి సంక్షేమమే ముఖ్యమని, ప్రజాసేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతల భూపాల్, ఓబీసీ నాయకులు కరణం గణేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ లు రఘువీర్రావు, బాలచందర్, ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపిటిసి హరి శంకర్, మాజీ ఎంపీపీ కర్ణం పాండు, దుబ్బాక కో కన్వీనర్ గోవింద్ కృష్ణ, సర్పంచ్ ఎల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాత, ఉప సర్పంచ్ గిరి గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ ఆంజనేయులు, నాయకులు బిక్షపతి, పాల్గొన్నారు.

సునీత రెడ్డి విజయం కోసం కృషి చేయాలి



నవతెలంగాణ-నర్సాపూర్

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డి విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని వైస్ చైర్మన్ నహీముద్దీన్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పంబల్ల బిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డిలు అన్నారు. గురువారం వారు నర్సాపూర్ పట్టణంలోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో నర్సాపూర్ నియోజకవర్గానికి చేసిన వివిధ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇబ్రహీం, నాగేష్, తోట వెంకటేష్, జగదీష్, మహమ్మద్, ఆంజనేయులు గౌడ్, సాగర్, పంబల్ల సర్వేష్ , దావూద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-నార్సింగి

మండలం కేంద్రంలో నార్సింగి పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, ఎంపిపి సబిత రవీందర్, సర్పంచ్ అశోక్ గుప్తాలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. పార్టీ ఆఫీస్‌లో నిర్వహించిన తొలి సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులను నియమించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని, అత్యధిక మెజారిటీ తో గెలుపొందాలని మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సబిత, జెడ్పీటీసీ కృష్ణా రెడ్డిలు విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యోగి, ఎంపీటీసీ సత్యనారాయణ, పార్టీ యూత్ అధ్యక్షుడు సుదీప్ గౌడ్, సొసైటీ చైర్మన్ శంకర్ గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు లింగా రెడ్డి, ఏఎంసి మాజీ ఉప చైర్మన్ రాజేందర్ రెడ్డి, వార్డ్ సభ్యులు ఫరీద్, జమీర్, జీవన్, నాయకులు నర్సింలు, శ్రీపతి రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండలంలోని పలువురు నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ నాగరాజు శ్రీనివాసు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భూస్వామి, మండల కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్ మాజీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి పోతిరెడ్డి కోఆప్షన్ మెంబర్ యాదుల్ పాల్గొన్నారు.

ఎంపీ ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని పూజలు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

హత్య రాజకీయలు, నీచ రాజకీయాలు చేసే వరిని ప్రజలు గమనిస్తున్నారని అలాంటి నీచ రాజకీయాలు చేసే పార్టీలకు ఎన్నికల్లో తగిన బద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారని ఉమ్మడి మండలాల పీఏసెస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. కత్తిగాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలంటూ మండలంలోని కాళ్ళాకల్ గ్రామంలో గల అత్యంత మహిమాణ్విత బంగారమ్మ దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి చాలా సౌమ్యుడనిన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకుని ప్రజల్లోకి వచ్చి ఎన్నికల్లో సత్తాచాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కోనాయిపల్లి ఉపసర్పంచ్ మన్నె ధర్మేందర్, ఉద్యమ నాయకుడు వర్గంటి మల్లారెడ్డిలు ఉన్నారు.

వార్డుల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు ప్రచారం



నవతెలంగాణ జహీరాబాద్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జహీరాబాద్ పట్టణం లోని వార్డు 8,9,10,11 లలో ఎమ్మెల్యే మాణిక్ రావు , టిఎస్ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ గార్లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం ఆయా వార్డు ప్రజలు ఎమ్మెల్యే మాణిక్ రావు కు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బిఅర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంట రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ లు మహంకల్ సుభాష్, అల్లాడి నర్సింహులు, ముత్యాల చందు, తంజిం, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు నామ రవికిరణ్, రాములు నేత, మోతిరాం, జహంగీర్, అబ్దుల్లా, బండి మోహన్, రంగ అరుణ్, నారాయణ్ రెడ్డి, మొహమ్మద్ యూనిస్, మాజీ జెడ్పీటీసీ మాణిక్యమ్మ, మాజీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహివుద్దిన్, కేతకీ ఆలయ చైర్మన్ వెంకటేశం, మాజర్, శ్రీను, అక్బర్, తేకుమట్ల గణేష్, శివప్ప, సిరాజ్, ఇస్మాయిల్, కళ్లెం చంద్రయ్య, కళ్లెం గోవింద్, మొహమ్మద్ అలి, పాండు యాదవ్, మొహమ్మద్ అక్బర్, ఆలీం, ప్రభు యాదవ్, సమెల్, నయీం, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, వార్డు అద్యక్షులు వెంకట్ సాగర్, అలీం, మహిళా నాయకులు అనుషామ్మ, షీలా రమేష్, పుణ్యమా, ఆత్మ డైరెక్టర్ పరుశురాం, నాయకులు తులసీదాస్ గుప్తా, వెంకట్, చంగాల్ రాజశేఖర్, జలీల్, జూబెర్, అక్రమ్, సీనియర్ నాయకులు ఫైయాజ్, సమి, సాజీడ్, అవైజ్, జలీల్, ప్రజా ప్రతినిధులు, వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదిగ యుద్ధభేరి సభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-చిన్నకోదూరు

తెలంగాణ రాష్ట్రంలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నీ రాజకీయ పార్టీలు మాదిగ సామాజిక వర్గానికి 25శాతం సీట్లు కేటాయించాలని టీఎస్ ఎంఆర్పిఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కట్కూరి పర్శరాములు కోరారు. నవంబర్ 5న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో జరుగబోయే మాదిగ యుద్ధభేరి సభ కరపత్రాన్ని చిన్నకోదూరు మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. డప్పు, చెప్పు వృత్తిదారులకు రూ.4వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. 10 సంవత్సరాలలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ స్థాయినుంచి మాదిగలు లక్షలాదిగా యుద్ధభేరి బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నకోదూరు మండల అధ్యక్షుడు ఎస్ కనకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మాణిక్యం, ఉపాధ్యక్షుడు మొండయ్య, ప్రధాన కార్యదర్శి రవి, నాయకులు శ్రీకాంత్, దశరథం, లింగం, ముత్తయ్య పాల్గొన్నారు.

సతీష్ అన్నను గెలిపించుకుందాం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పార్టీలకతీతంగా మనమందరం కలిసికట్టుగా ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించుకుందామని గురువారం హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పంపిణీ చేస్తూ, హుస్నాబాద్ అభివృద్ధి పై వివరించారు. సతీష్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ ఇస్తే హ్యాట్రిక్ సాధిస్తారన్నారు. హుస్నాబాద్ ప్రగతి పథంలో కొనసాగాలంటే సతీష్ కుమార్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళిని దేవి, శ్రీమతి వాలా సుప్రజా నవీన్ రావు, గుల్ల రాజు బొజ్జ హరీష్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన, ఐలేని శంకర్ రెడ్డి, యండి ఆయూబ్, ఎండి అన్వర్ పట్టణ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ చెందిన దేవులపల్లి (కొమ్మన్నగారి) పెద్ద ఎల్లవ్వ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. నిరుపేద మృతురాలు కుటుంబానికి సర్పంచ్ చౌడు చర్ల మమత జయపాల్ రెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. వార్డు సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ లక్ష మెజారిటీతో గెలుపు ఖాయం



నవతెలంగాణ-వర్గల్

ప్రతిపక్షాలు చెప్పే బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దని వర్గల్ పట్టణ అధ్యక్షుడు కర్ణాకర్ అన్నారు. గురువారం వర్గల్ మండలంలోని నాచారం గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతిపక్షాలకు చోటు లేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ భారతదేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక రకాల సంక్షేమలను గడపగడపకు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, బాబు, ఆంజనేయులు, మల్లేశం బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

నవ తెలంగాణ-న్యాల్‌కల్

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా హుసేల్లి కర్ణాటక సరిహద్దు చెక్ పోస్ట్‌లో హద్నూర్ ఎస్సై రాము నాయుడు వాహనాల తనిఖీ ముమ్మరం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గురువారం చెక్‌పోస్ట్ లో కర్ణాటక నుండి వస్తున్న కారును తనిఖీ చేస్తుండగా రూ. 2 లక్షల నగదు పట్టుబడినట్లు తెలిపారు. ఆ డబ్బును సీజ్ చేసినట్లు హద్నూర్ ఎస్సై రామునాయుడు తెలిపారు.

అంబలి సరిపోదు అల్పాహారం కూడా కావాలి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జావా, అంబలి సరిపోవడం లేదని డీబీఎఫ్ నాయకులు ఏ గొండ స్వామి అన్నారు. గురువారం ఆయన పలు ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జావా, అంబలి పాఠశాల పిల్లలకు సరిపోవడం లేనందున వీటితో పాటు అల్పాహార పథకాన్ని అన్ని పాఠశాలలో అతిత్వరలో ప్రారంభించాలని కోరుతున్నామన్నారు.

గ్రామాభివృద్ధి కోసం కేసీఆర్‌కే ఓటేస్తాం

నవతెలంగాణ-మిరు దొడ్డి

దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండానని ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, ఎంపీపీ గజ్జల సాయిలు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్ బానరసింలు, కిష్టయ్యలు అన్నారు. గురువారం అల్వాల లింగుపల్లి గ్రామాల్లో దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ఇంటిట ప్రచార నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు టీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని వారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే పేద, బడుగు బలహీన వర్గాలకు ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. జడ్పిటీసీ లక్ష్మి లింగం, టీఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్ రెడ్డి, వల్లల సత్యనారాయణ, నంట బాపురెడ్డి, సిద్ది భారతి భూపతి గౌడ్, తోట అంజిరెడ్డి, సాలూరి మల్లేశం గౌడ్, హైమద్, నితిన్, కర్రె రాజయ్య, బాబు టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి గెలుపు తథ్యం



నవతెలంగాణ-కొల్చారం

బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డి గెలుపు తథ్యమని ఆత్మ కమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆశిస్సులతో నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునిత లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పేద ప్రజలకు న్యాయం చేకూరలేదని బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు ఎన్నో రకాలుగా లబ్ధి చేకూరిందన్నారు.

ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని హుస్నాబాద్ సీఐ ఎర్రల్ల కిరణ్ అన్నారు. గురువారం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ సీఐ కిరణ్, హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ , కోహెడ ఎస్ఐ తిరుపతి, అక్కన్నపేట ఎస్ఐ వివేక్, కేంద్ర బలగాలు ఎస్ఎస్బి అధికారులు సిబ్బందితో హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి, పందిళ్ళ, కూచనపల్లి గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ సీఐ కిరణ్ మాట్లాడుతూ ఓటు వజ్రాయుధమన్నారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు.

బీఆర్ఎస్‌కే బలిజ సంఘం మద్దతు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్ పేట్ గ్రామానికి చెందిన బలిజ (మంజునాథ) సంఘం తరుపున బీఆర్ఎస్ కే తమ మద్దతు అంటూ తీర్మాన పత్రాన్ని గురువారం గ్రామ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కీర్ని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కీర్ని రాజు, సంఘ సభ్యులు బీఆర్ఎస్ నాయకులు కమాల్ షరీఫ్, రంగు రాజు గౌడ్, జజాల చందు, పరమండ్ల మల్లేశం, ఇజారుద్దీన్, పూస రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా ఆదరించండి

కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-కొండపాక

ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని తనకు ఓటు వేసి ఆదరించాలని గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డీసీసీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి కోరారు. కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి, బందారం, దర్గా, మర్పడగ, రాంపల్లి తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పదేళ్ల పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వైఫల్యాలేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి మాత్రమే ఉందని బీఆర్ఎస్ పాలనలో అంతా దోచుకోవడమేనన్నారు. ప్రజలకు కష్టసుఖాల్లో అందుబాటులో ఉండేవాడిని ఎన్నుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రభుత్వం రాగానే అమలు చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూమి సమస్యలు తీరిస్తేనే ఓట్లు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కపూర్ నాయక్ తండా గ్రామ ప్రజలు గత కొన్ని ఏళ్లుగా భూములు రిజిస్ట్రేషన్లు కాక అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. గురువారం గ్రామస్తులంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని, ఈ అసెంబ్లీ ఎలక్షన్స్‌ను తండాలో బహిష్కరించాలని తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తండా గ్రామపంచాయతీకి చెందిన భూములు మా తాతలు కాలం నుంచి సాగు చేసుకుని జీవిస్తున్నామన్నారు. మా భూములు రిజిస్ట్రేషన్ కాక అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ సమస్యపై గత పార్లమెంటు ఎన్నికలను బహిష్కరిస్తే, అప్పుడు అధికారులు, ప్రజా ప్రతినిధులు వచ్చి మీ భూములు త్వరలోనే రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. కానీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూములు రిజిస్ట్రేషన్ చేస్తేనే మేము ఓటు హక్కును వినియోగించుకుంటామని లేని పక్షంలో మేము ఎన్నికలను బహిష్కరిస్తామని ముమ్మడిగా పిలుపునిచ్చారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-గజ్వేల్



వడ్ల కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించి రైతలు కష్టించి పండించిన పంట ధన్యాలను సకాలంలో కొనుగొలు చేసి కళ్ళాల సమస్య లేకుండా చూడాలని గురువారం వడ్ల కాళ్ళాల దగ్గరకు వెళ్ళిన సందర్భంగా డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని కోరటం జరిగింది. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ జిల్లాలో వరికోతలు ప్రారంభమైనందున వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్టుగా కొనుగొలు చేస్తే రైతులకు కళ్ళాల దగ్గర ధాన్యం పొసుకోవడానికి సమస్య ఉండదు. కొనుగొలు ఆలస్యం చేయడంతో కళ్ళాలతో పాటు రొడ్లపై పొయటం వలన ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంటుంది. ధాన్యాన్ని కొనుగొలు చేసి రైతలకు సమస్యలు రాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరటం జరిగింది. అదేవిధంగా చెడగొట్టు వానలు కూడా వచ్చే అవకాశమున్నందున, రైతులకు సరిపడ గొనే సంచులు అందుబాటులో ఉంచి, కళ్ళాల సమస్య లేకుండా వాహన దారులకు ప్రమాదాలు జరుగకుండా చూడాలన్నారు.

విద్యార్థులకు రోజుకో రకం అల్పాహారం

నవ తెలంగాణ-కొండపాక



పాఠశాల విద్యార్థులకు రోజుకో రకం అల్పాహారం అందివ్వడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అల్పాహారం పథకాన్ని ప్రారంభించిందన్నారు. విద్యార్థులకు ఇడ్లీ, వడ, దోశ, బజ్జీలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, ఎస్ ఎం సి చైర్మన్ ఐలయ్య, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ వద్ద ఎంపీపీ వాహనం తనిఖీ

నవతెలంగాణ-తొగుట



ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం దుబ్బాకకు వెళ్తున్న ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి వాహనాన్ని చెక్ పోస్ట్ సిబ్బంది తనిఖీ చేశారు. గురువా రం మండలం లోని వెంకట్రావు పేట వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఉన్న అధికారులు వాహనాన్ని పూర్తిగా పరిశీలించారు. వారికి కాంగ్రెస్ నాయకులు సహకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, భూపాల్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

యుగతులసి పార్టీ నుంచి పోటీ చేస్తాం

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ అమరవీరుల కుటుంబాల ఐక్యవేదిక, తెలంగాణ జేఏసి, యుగతులసి పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాలలో వందలాదిగా నామినేషన్లు వేసి, పోటీలో ఉంటామని తెలంగాణ అమరవీరుల కుటుంబాల రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు రఘుమా రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల, కామారెడ్డి రిటర్నింగ్ ఆఫీసర్లను కలిసి నామినేషన్ పత్రాలు తీసుకోవడం జరిగిందన్నారు. గజ్వేల్‌లో యుగ తులసి పార్టీ అభ్యర్థిగా రఘుమా రెడ్డి, సిద్దిపేట అభ్యర్థిగా



కమలాకర్ రెడ్డి పోటీ చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ అమరుల కుటుంబ సభ్యులు, ఉద్యమకారులు, యుగ తులసి పార్టీని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో యుగ తులిసి పార్టీ నేత కమలాకర్ రెడ్డి, అమర వీరుల కుటుంబ సభ్యులు మమత, సునీత, పూలమ్మ, లింగమ్మ సరిత, ఉద్యమకారులు శంకర్ మోహన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

యాదవులను మోసం చేయడం సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సమ్మేళనం నాయకులు..

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

పూర్తిస్థాయిలో గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి సిద్దిపేట నియోజకవర్గంలో యాదవులకు ఏసీ కన్వెన్షన్ హాల్ కోసం ఐదు కోట్ల రూపాయలను కేటాయించాలని యాదవ్ సమ్మేళనం రాష్ట్ర అధ్యక్షులు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్ల, కురుమలకు గొర్రెల పంపీణీ చేయాకుండా, డీడీలు కటించుకొని కాలయాపన చేస్తూ, యాదవులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రెండో విడతగా లబ్ధిదారుల నుంచి డీడీ కట్టించుకున్న ప్రభుత్వం సుమారు రెండు సంవత్సరాలు అయితున్న పట్టించుకునే పాపాన పోలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో అన్ని కులసంఘాల మాదిరిగా గొల్ల కురుమలకు కూడా ఐదు కోట్ల రూపాయలతో ఏసీ కన్వెన్షన్ హాల్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యాదవ సమ్మేళనం రాష్ట్ర కార్యదర్శి కుమారస్వామి, నాయకులు జయంత్, చింతల రాజు, కనకయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో న్యాయం జరగలేదు

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తుననడుస్తున్న సమయంలో అప్పటి ప్రభుత్వాన్ని సైతం లెక్కచేయకుండా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ జై తెలంగాణ అంటూ నినదించిన తమకు ఎలాంటి న్యాయం జరగలేదని కానిస్టేబుల్ శ్రీశైలం ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్యూటీలో ఉండగా జై తెలంగాణ అని అన్నందుకు అప్పటి ప్రభుత్వం తమకు రావాల్సిన ఇంక్రిమెంట్లు ఆపిందన్నారు. తెలంగాణ సాధించిన తర్వాత కూడా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేదన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో



టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తమకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేధన వ్యక్తం చేశారు. అందుకే ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరానని, తమకు యావత్ తెలంగాణ ప్రజానీకం మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవీందర్ రెడ్డి , లింగమూర్తి, కృష్ణ , లింగం పాల్గొన్నారు.

ఇంటింటా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-మర్కుక్

ప్రజా నాయకుడు, రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ ను బారి మెజారిటీతో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటీసీ మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు తెలిపారు. గురువారం మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కష్టాలు మొదలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య, నాచారం మాజీ చైర్మన్ హరి పంతులు, సర్పంచులు భాస్కర్, నర్సింలు, మాధవి రాజిరెడ్డి, గాయత్రి బాల్ నర్సయ్య ఆయా శాఖల డైరెక్టర్లు రాందాస్ గౌడ్, ప్రవీణ్ చారి, సంతోష్ రెడ్డి, నాయకులు సాయిని మహేష్, మొర్సు కరుణాకర్ రెడ్డి, మొర్సు శ్రీనివాస్ రెడ్డి, పాములపర్తి కరుణాకర్, మహేందర్ రెడ్డి, ప్రవీణ్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం

నవతెలంగాణ-కొండపాక : రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేసిన సీఎం కేసీఆర్ ను మూడోసారి భారీ మెజారిటీతో గెలిపిద్దామని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్‌కు మద్దతుగా కొండపాక మండలంలోని అంకిరెడ్డిపల్లి, దర్గా, మర్పడగ, రాంపల్లి, ఖమ్మంపల్లి, సిరిసనగండ్ల కుకునూరుపల్లి మండలంలోని మంగోల్ తదితర గ్రామాల్లో గురువారం భారీ ర్యాలీలు ప్రచార సభ నిర్వహించారు. భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, రైతుబంధు సమితి కన్వీనర్ దుర్గయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయి బాబా, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు చిట్టి మాధురి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ ఎంపీపీ అనంతుల పద్మ, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను ఓడిస్తాం

నవతెలంగాణ-గజ్వేల్ : ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గజ్వేల్‌లో ఓడిస్తామని మంత్రి హరీష్ రావుకు తగిన బుద్ధి చెప్తామని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, నియోజకవర్గ ఎన్నికల ప్రచార కన్వీనర్ కప్పర ప్రసాద్ రావు అన్నారు. గురువారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ నాయకులు నందన్ గౌడ్, జస్వంత్ రెడ్డి, ఎల్లురామిరెడ్డి సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, జనార్ధన్, సురేష్, వెంకటరమణారెడ్డి, నాగులు, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో యువత చేరిక



నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ ఎన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గెలుపును ఎవరు అడ్డుకోలేరని జిల్లా నాయకులు చెరుకు విజయ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గుడికందుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువకులు దావుల గల్ల కనకయ్య, దిలీప్, ఈ.కనకయ్య, ఏ.నర్సయ్య, బి.శ్రీనివాస్, డి.రాకేష్, వి.మహేష్, బి.కనకయ్య, బి.ఎల్లయ్య, బి.చంద్రయ్యలు విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గెలుపును ఎవరు అడ్డుకోలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొంగరి నర్సింలు,మండల యూత్ అధ్యక్షులు ముడికే స్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగా ల కృష్ణ,తుక్కాపూర్ గ్రామ కమిటీ అద్యక్షుడు బర్రెంకల స్వామి,గోపాల్, దూలం నర్సింలు తది తరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు అభివృద్ధికి మలుపు



నవ తెలంగాణ-దుబ్బాక

బీ ఆ ర్ ఎ స్ గెలుపు అభివృద్ధికి మలుపు అని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో దుబ్బాక నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చెందిందన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగుతుందన్నారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలో కౌన్సిలర్లు నిమ్మ రజిత, దేవుని లలిత తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు అందుతాయి



నవతెలంగాణ-మిరుదొడ్డి

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం, ఉపాధ్యక్షుడు హర్షత్‌లు అన్నారు. గురువారం మిరుదొడ్డి మండలం కొండపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను గడపగడపకు చేరుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రజలకు వివరిస్తూ చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మిరుదొడ్డి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ జహంగీర్, సోషల్ మీడియా నవాజ్, కొండపూర్ గ్రామా ఆద్యక్షులు రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రశాంత్ పాల్గొన్నారు.